తెలంగాణ...
పదేండ్ల పండుగ
గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారిచే
ఉ. 09:30 గంటలకు గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించుట,
ఉ. 10:00 గంటలకు పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకావిష్కరణ మరియు గౌరవ వందన స్వీకారం.
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు మరియు సాదర ఆహ్వానం

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 2 జూన్ 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 184
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

# తెలంగాణ...
# పదేండ్ల పండుగ

నవ శకానికి నాంది పలుకుతూ...
11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజా తెలంగాణ.
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
జూన్ 2, 2024

జయ జయహే తెలంగాణ
జననీ జయ కేతనం...



గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారిచే

ఉ. 09:30 గంటలకు గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించుట,
ఉ. 10:00 గంటలకు పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకావిష్కరణ
మరియు గౌరవ వందన స్వీకారం.

**కార్యక్రమాలు**

అంబరాన్నంటే సంబురాలు:
ట్యాంక్ బండ్ పై సాయంత్రం 5 గంటల నుండి ఉత్సవాలు ;
లేజర్ షో, ఫైర్ వర్క్స్, కార్నివాల్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు,
అందరూ ఆహ్వానితులే...

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు మరియు సాదర ఆహ్వానం



# గన్ పార్క్ వద్దకు కేసీఆర్..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణత్యాగం చేసిన వారికి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు శనివారం గన్‌పార్క్ లో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సచివాలయ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సత్యవతి రాథోడ్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.
జై తెలంగాణ పదాన్ని ఎప్పుడూ ఉచ్చరించని రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం దురదృష్టకరమని కేటీఆర్ అన్నారు. అలాంటి వ్యక్తి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం అవమానకరమన్నారు. అందుకే వేడుకలను బహిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిందన్నారు. బహిష్కరణకు గల కారణాలను వివరిస్తూ బీఆర్ఎస్ అధ్యక్షుడు.. సీఎం రేవంత్ రెడ్డికి వివరణాత్మక లేఖ రాశారని ఆయన తెలిపారు. ఎగ్జిట్ పోల్స్‌పై స్పందిస్తూ జూన్ 4న ఫలితాల కోసం వేచి చూడాలన్నారు.

# ఎన్డీయేదే విజయం

- ఎగ్జిట్ పోల్స్ ● మెజార్టీ సర్వే సంస్థల స్పష్టీకరణ ● వైసిపి విజయం సాధిస్తుందన్న కొన్ని సంస్థలు ● అయినా ఈవిఎంలలో పార్టీల భవిష్యత్ ● పవన్, లోకేష్, బాబులకు భారీ మెజార్టీ రానున్నదని సంకేతాలు
- పలువురు మంత్రుల ఓటమి తథ్యమని స్పష్టీకరణ



అమరావతి... సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. వివిధ మీడియా హౌస్‌లు, సర్వే సంస్థలు ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించి, వాటిని క్రోడీకరించి రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రాబోతోందో అంచనా వేశాయి. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఎవరు గెలవబోతున్నారు..? ఏ పార్టీకి ఎన్ని సీట్లు రాబోతున్నాయి..? కూటమి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందా..? వైసీపీ రెండోసారి గెలిచి సర్కార్‌ను కంటిన్యూ చేస్తుందా..?

| ఏపీ అసెంబ్లీ ఎన్నికలు - ఎగ్జిట్ పోల్స్ | తెదేపా + | వైకాపా | ఇతరులు |
|---|---|---|---|
| రైజ్ | 113 - 122 | 48 -60 | 0 - 1 |
| జనగళం | 104 - 118 | 44 - 57 | 0 |
| చాణక్య స్ట్రాటజీస్ | 114 - 125 | 39 - 49 | 0 - 1 |
| పయనీర్ | 144 | 31 | 0 |
| పీపుల్స్ పల్స్ | 111 - 135 | 45 - 60 | 0 |
| కేకే సర్వేస్ | 161 | 14 | 0 |

ఇప్పుడిదే ఎక్కడ చూసినా చర్చ. ఈ చర్చకు.. తెలుగు రాష్ట్రాలు, యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల్లో మెదులుతున్న మిలియన్ డాలర్ల ప్రశ్నకు ఎగ్జిట్ పోల్స్‌తో సమాధానం దొరకింది. మే 13న జరిగిన ఎన్నికల్లో ఏపీలో ఇంతకుముందెన్నడూ నమోదు కాని విధంగా అత్యధికంగా 82.37శాతం పోలింగ్ నమోదైంది. భారీ పోలింగ్ తగినట్లుగానే ఎగ్జిట్‌పోల్స్ వెలువడ్డాయి. ఏపీలో తెదేపా, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 2,387 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అత్యధికంగా తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 46 మంది పోటీలో ఉండగా.. అనకాపల్లి జిల్లా చోడవరం అసెంబ్లీ నుంచి అత్యల్పంగా ఆరుగురు పోటీలో ఉన్నారు. మంగళగిరిలో నారా లోకేశ్ సహా 40 మంది బరిలో ఉన్నారు. కుప్పం నుంచి చంద్రబాబు సహా 13 మంది, పిఠాపురం అసెంబ్లీ బరిలో పవన్ సహా 13 మంది పోటీ చేస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలో జగన్ సహా 27 మంది పోటీలో నిలిచారు.

ఏపీలో ఎన్డీఏ కూటమికి 52.9 శాతం ఓట్లు పోల్ అవుతాయని, వైఎస్సార్ సీపీ 41.7 శాతం ఓట్లు, కాంగ్రెస్ కు 3.3 శాతం ఓట్లు, ఇతరులు 2.1 శాతం ఓట్లు సాధిస్తారని ఎగ్జిట్ పోల్ లో తేలింది. ఎన్డీఏ కూటమికి 21 నుంచి 25 సీట్లు, వైఎస్సార్ సీపీకి 0-4 సీట్లు గెలిచే అవకాశం ఉంది. పీపుల్స్ పల్స్: తెదేపా 95 నుంచి 110, వైకాపా 45 నుంచి 60, జనసేన 14 నుంచి 20, భాజపా 2 నుంచి 5 స్థానాల్లో గెలిచే అవకాశముందని అంచనా వేసింది.

పల్స్‌టుడే ఎగ్జిట్‌పోల్స్ ప్రకారం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 125 సీట్లు వస్తాయని.. వైసీపీ 50 సీట్లలో విజయం సాధిస్తుందని తెలిపింది. లోక్‌సభ స్థానాల్లో 19 నుంచి20 నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ.. 5 నుంచి 6 స్థానాల్లో వైసీపీ విజయం సాధిస్తుందని పేర్కొంది. జిల్లాల వారీ ఈ సంస్థ తమ ఎగ్జిట్‌పోల్స్‌ను వెల్లడించింది. రాయలసీమ జిల్లాల్లో 52 శాసనసభ స్థానాలు ఉండగా టీడీపీ కూటమి 29, వైసీపీ 23 స్థానాల్లో గెలుస్తుందని ఈ సంస్థ అంచనా వేసింది. ఉత్తరాంధ్రాలో 34 శాసనసభ స్థానాలు ఉండగా టీడీపీ కూటమి 23, వైసీపీ 11 స్థానాల్లో విజయం సాధిస్తుందని అంచనా వేసింది. ఉభయ గోదావరి జిల్లాల్లో మొత్తం 34 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. కూటమి 28, వైసీపీ 6 స్థానాల్లో విజయం సాధించనుందని పల్స్‌టుడే అంచనావేసింది. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 33 స్థానాలు ఉండగా కూటమి 27, వైసీపీ 6 స్థానాల్లో గెలుస్తుందని ఈ సంస్థ తెలిపింది. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కూటమి 18, వైసీపీ 4 స్థానాల్లో విజయం సాధిస్తుందని పల్స్‌టుడే అంచనా వేసింది.

**కేకే సర్వేస్:** తెదేపా 133, వైకాపా 14, జనసేన 21, భాజపా 7 స్థానాల్లో విజయం సాధిస్తాయని ప్రకటించింది.

**చాణక్య స్ట్రాటజీస్** - తెదేపా + : 114-125, వైకాపా : 39-49, ఇతరులు: 0-1, పయనీర్.. తెదేపా +: 144, వైకాపా : 31, ఇతరులు: 0

**రైజ్..** తెదేపా +: 113-122 , వైకాపా : 48-60, ఇతరులు: 0-1

**జనగళం** .. తెదేపా +: 113-122, వైకాపా : 48-60, ఇతరులు: 0-1

**'పయనీర్'** ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం టీడీపీ - 144 అసెంబ్లీ స్థానాలు, వైసీపీ 31 స్థానాలు

**ఆత్మసాక్షి** .. వైసీపీ : 98-116, టీడీపీ కూటమి: 59 77

**పార్థ ఎగ్జిట్ పోల్స్** .. వైసీపీ : 110 120, టీడీపీ కూటమి : 55 65

**స్మార్ట్ పోల్ సర్వే**..టీడీపీ కూటమికి అసెంబ్లీ 93 (+/- 8 ), లోక్ సభ : 13 -16, వైసీపీకి అసెంబ్లీ 82 (+/- 8 ), లోక్ సభ : 9 -12

జాతీయ స్థాయిలో

**'ఇండియా న్యూస్** - డీడైనమిక్స్ సర్వే' ప్రకారం ఎన్డీయే కూటమికి - 371, ఇండియా కూటమికి - 125, ఇతరులు - 47 స్థానాలు కైవసం చేసుకోనున్నట్లు అంచనా వేసింది.

ఏబిపి సి-ఓటర్ ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం ఎన్డీయే కూటమికి 339 - 396 సీట్లు వస్తాయని తేలింది.

దేశవ్యాప్తంగా ఎన్డీయే కూటమికి 359 సీట్లు వస్తాయని రిపబ్లిక్ టీవీ - పిఎంఏఆర్‌క్యూ సర్వే అంచనా వేసింది. అటు, ఇండియా కూటమికి 154 సీట్లు వస్తాయని వెల్లడించింది. ఇతరులకు 30 సీట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది.

| ఏపీ లోక్‌సభ ఎన్నికలు - ఎగ్జిట్ పోల్స్ | తెదేపా + | వైకాపా | ఇతరులు |
|---|---|---|---|
| ఇండియా టీవీ | 19 - 21 | 3 - 5 | 0 |
| రైజ్ | 17 - 20 | 7 - 10 | 0 |
| చాణక్య స్ట్రాటజీస్ | 17 -18 | 6 - 7 | 0 |
| పయనీర్ | 20 | 5 | 0 |
| పీపుల్స్ పల్స్ | 17 - 19 | 3 - 5 | 0 |
| కేకే సర్వేస్ | 25 | 0 | 0 |
| ఇండియా న్యూస్ - డీ - డైనమిక్స్ | 18 | 7 | 0 |
| ఏబీపీ - సీ - ఓటర్ | 21 - 25 | 0 - 4 | 0 |
| న్యూస్ - 18 | 19 - 22 | 5 - 8 | 0 |
| సీఎన్ఎక్స్ | 19 - 21 | 3 - 5 | 0 |

# చంద్రబాబు పర్యటన దాచుకోవడానికేనా?

- సంబరాలకు సిద్ధం కావాలంటూ పిలుపు
- మంత్రి జోగి రమేష్

అమరావతి : చంద్రబాబు విదేశీ పర్యటన గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఏం ఉందని మంత్రి జోగి రమేష్ అన్నారు. చంద్రబాబు విదేశీ పర్యటన గురించి ఎన్ని సార్లు అడిగినా సమాధానం చెప్పడం లేదని తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడారు. చంద్రబాబు విదేశీ పర్యటన మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిందని అన్నారు.
చంద్రబాబు మొదట హైదరాబాద్ నుంచి దుబాయ్ వెళ్లారని తెలిపారు. ఆ తర్వాత అక్కడ నుంచి ఎక్కడికి వెళ్లారో తెలియదన్నారు. వైద్యం కోసం అమెరికా వెళ్లారని కొందరు చెబుతుండగా.. సొంత పార్టీ నేతలే అమెరికా వెళ్లలేదని చెబుతున్నారని అన్నారు. ఇంతకీ చంద్రబాబు ఎక్కడికి వెళ్లారు ?ఎందుకు వెళ్లారు? అన్న విషయాలు తెలియడం లేదన్నారు. చంద్రబాబు పర్యటన వెనక కారణం ఏమిటి అని ప్రశ్నించారు. దోచుకున్న డబ్బు దాచుకోవడానికేనా అని విమర్శించారు. విదేశాలలో పెట్టుబడులు పెట్టడానికి వెళ్లారా లేక ఎందుకు వెళ్లారో ప్రజలకు చెప్పాలని మంత్రి అన్నారు.
సీబీ వెంకటేశ్వరరావు టీడీపీ తొత్తు కాదా అని ప్రశ్నించారు. వివిధ పరికరాల కొనుగోలు స్కాంలో కేంద్ర నిఘా వ్యవస్థ కూడా ఏబీవీ పాత్ర ఉందని నిర్ధారించిందన్నారు. సీబీ వెంకటేశ్వర రావు చరిత్ర ప్రజలకు తెలుసు అని అన్నారు. నిన్నటితో ఆయన నిజ స్వరూపం బయటపడిందని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ తో కూటమి దిమ్మతిరిగి పోతుందన్నారు. వైసీపీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అని తెలిపారు . వైసీపీ శ్రేణులు సంబరాలకు సిద్ధంగా ఉండాలన్నారు.



# ఎగ్జిట్ పోల్స్‌ను మించి ఎన్నికల ఫలితాలు ఉండబోతున్నాయి

- ఎగ్జిట్ పోల్స్‌పై సజ్జల స్పందన ● దేశంలో అన్ని దశల పోలింగ్ పూర్తి
- ఈ సాయంత్రం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ ● వైసీపీ విజయంలో ఎలాంటి సందేహం లేదని స్పష్టీకరణ




అమరావతి : ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఈ సాయంత్రం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ పై స్పందించారు. అంచనాలను అందుకోవడం కంటే కూడా, తమ పార్టీకి సానుకూల ఒరవడి కనిపిస్తోందని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ ను మించి ఎన్నికల ఫలితాలు ఉండబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి ఉత్తరాదిన సీట్లు తగ్గుతాయి కాబట్టి, దక్షిణాదిన పెరుగుతాయని ఓ ప్రచారం జరుగుతోందని... దీనికి సంబంధించిన సర్వేలు, విశ్లేషణలు అందరం చూస్తున్నామని తెలిపారు. అందువల్ల ఎగ్జిట్ పోల్స్ పై ఆ ప్రభావం కొంతమేర ఉన్నట్టు అర్థమవుతోందని సజ్జల పేర్కొన్నారు. లోక్ సభ ఎగ్జిట్ పోల్స్ లో ఎవరికి ఆధిక్యత ఉంటే, అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వారిదే హవా ఉంటుందని జాతీయ మీడియా సంస్థల ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయని అన్నారు. అయితే, ఈ ఐదేళ్లలో ఓ కుటుంబంలో మహిళ కేంద్రబిందువుగా ఆమెకు అన్ని రకాల ప్రయోజనాలు నేరుగా అందిస్తున్నామని, దీని ప్రభావం బలంగా ఉంటుందనే విషయం ఓటింగ్ శాతం ద్వారా వెల్లడైందని సజ్జల వివరించారు. మరోవైపు... తమదే విజయం అని కూటమి రచ్చ చేస్తోందని, వారి హంగామా ముందు సైలెంట్ ఓటింగ్ అంశం బయటికి రాలేదేమో అనిపిస్తోందని వెల్లడించారు. ఎగ్జిట్ పోల్స్ కంటే మెరుగైన ఫలితాలే కౌంటింగ్ రోజున రానున్నాయని మా నమ్మకం అని సజ్జల స్పష్టం చేశారు. వైనాట్ 175 అని తాము అంటున్నామని, ఎందుకలా అనేదానికి తమ వద్ద అనేక కారణాలు ఉన్నాయని, ఆ దిశగా తమను అడ్డుకోలేకపోతే అందుకు కూటమి పార్టీలే సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. తమను వ్యతిరేకిస్తున్న వాళ్ల గొంతుక బలంగా ఉందని, దానికి తోడు అన్ని పార్టీలు కలిశాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల మధ్య తాము గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసి ముందుకు వెళ్లడం అనేది పెద్ద ఘనతగానే భావిస్తామని చెప్పారు. చంద్రబాబు కూడా ఎన్నికల ప్రచారం చివరిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి మాట్లాడ్డానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల గురించి ఎందుకు చెప్పుకోలేకపోయాడో చంద్రబాబే జవాబు చెప్పాలని అన్నారు. జగన్ మాత్రం తాము ఇంతకాలం చేస్తూ వచ్చిన పాలన గురించి ప్రచారం చేయడానికే కట్టుబడి ఉన్నాడని వివరించారు. 2014లో ఇదే కూటమి వచ్చినా హామీలు అమలు చేయలేకపోయారన్న విషయాన్ని జగన్ తన ప్రచారంలో ఎత్తిచూపారని వెల్లడించారు. అందుకే వైసీపీ ధైర్యంగా ప్రజలను ఓటు అడగ్గలిగిందని, రేపు ఎన్నికల ఫలితాల్లో ఆ విషయం స్పష్టంగా కనిపిస్తుందని సజ్జల పేర్కొన్నారు.

# పల్నాడు రౌడీలకు లేడీ సింగం మాస్ వార్నింగ్

పల్నాడు పౌరుషం.. పోలింగ్ రోజు జరిగిన విధ్వంసకాండ పుణ్యమా అని నేషనల్ వైడ్‌గా ఈ ప్రాంతం పేరు మారుమోగింది. కొన్ని రోజుల పాటు ఎప్పుడేం జరుగుతుందో అని టెన్షన్.. ఎటు నుంచి ఏ రాయి పడుతుందో అర్థం కాదు. ఎవరు ఎక్కడి నుంచి పెట్రోల్ బాంబ్ విసురుతారో అన్న భయం. మొత్తానికి కొన్ని రోజులు పాటు భయం గుప్పిట్లోనే బతికింది పల్నాడు ప్రాంతం ఇప్పటికీ పరిస్థితులు నివురు గప్పిన నిప్పులానే ఉన్నాయి. మరి కౌంటింగ్ రోజు పరిస్థితి ఎలా ఉండబోతుంది? ఈ విధ్వంసకాండను నేతలు కంటిన్యూ చేస్తారా? అసలేం జరగబోతుంది? పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతున్నారు? పల్నాడు అంటే ఏంటి? ఈ ప్రాంతం ఎక్కడుంది? అంటే మనకు ఈ క్వశ్చన్స్‌కి ఆన్సర్స్ తెలుసు. బట్ ఇప్పుడు ఏకంగా సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ పెద్దలు సెంట్రల్ హోమ్ మినిస్ట్రీ కూడా దీనిపైనే చర్చిస్తుంది. యస్.. మీరు నమ్మడం లేదా.. అయితే పల్నాడు జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పీ మల్లికా గర్గ్ ఏం చెబుతున్నారో వినండి.. అదీ సంగతి.. పల్నాడు ఎంత ఫేమస్ అయ్యిందో విన్నారుగా అంతా రాజకీయ నేతలు.. కొందరి స్వార్థపూరిత వ్యవహారాలు దీనికి రీజన్.. బట్ ఇదంతా పాస్ట్.. మరి జరగబోయేదేంటి.. ఇప్పటికే ఏపీ ఇంటెలిజెన్స్ వ్యవస్థలు పోలీసులను అలర్ట్ చేశాయి. పోలింగ్ రోజు జరిగింది ట్రైలర్ మాత్రమే.. కౌంటింగ్ రోజు మరింత మారణహోమం సృష్టించే అవకాశం ఉందని చెబుతోంది ఆ రిపోర్ట్.. మరి పల్నాటి పౌరుషం మళ్లీ ఉప్పొంగితే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు..ఇప్పటికే పోలీసుల వైఫల్యమే పల్నాడు పరిస్థితి దిగజారడానికి రీజన్ అన్న ప్రచారం ఉంది. బట్ దీనిని ఫేస్ చేసుందుకు కూడా జిల్లా పోలీస్ బాస్ రెడీగా ఉన్నట్టు కనిపిస్తోంది. సో.. కౌంటింగ్ రోజు గొడవ అనే పదం వినపడకూడదు అంటున్నారు ఆమె.. చట్ట వ్యతిరేకంగా ఏ పని చేసినా.. సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించినా.. అస్సలు ఊరుకునేది లేదన్నది ఆమె మాట.. మేము ముందు నుంచి మీకో మాట చెవ్తూనే వస్తున్నాం.. మీరు ఆవేశంలో అనాలోచితంగా చేసే చిన్న తప్పు.. మీ జీవితంపై చాలా పెద్ద ఎఫెక్ట్ చూపుతుందని మా మాట అక్షరసత్యమని రుజువైంది.. అదేలానో ఆ లేడీ సింగం మాటల్లోనే వినండి. విన్నారుగా.. పల్నాడు విధ్వంసకాండకు సంబంధించి నమోదైన కేసులు 160.. అరెస్ట్ అయిన వారి సంఖ్య అక్షరాల పద మూడు వందల మంది. జస్ట్ 10 రోజుల్లో అంతమందిని తీసుకెళ్లి లోపలేశారు.. అంటే జైళ్లు నిండిపోయాయి. అంటే ఇకపై అరెస్ట్ చేయరని కాదు.. ఇక ముందు అరెస్ట్ చేసిన వారిని డైరెక్టగా రాజమండ్ర సెంట్రల్ జైలుకు పంపించడమే అన్న మాట. అంటే పోలీసులు ఎక్కడా తగ్గడం లేదని దీన్ని బట్టే అర్థమవుతోంది. 13 వందల మందిలో అధికార, విపక్ష పార్టీలకు చెందిన వారు ఉన్నారు.. మరి అందులో బడా రాజకీయ నేతలు కౌంట్ ఎంత? ఈ ప్రశ్న అల్లర్లలో పాల్గొన్నవారు కావొచ్చు.. అరెస్టైన వారు కావొచ్చు.. మీకు మీరే వేసుకొండి. జైల్లో ఉన్నది ఎవరు? స్వేచ్ఛగా బయట తిరిగేది ఎవరు? ఇప్పటికైనా కాస్త ఆలోచించండి. ఎస్పీగారు చెప్పిన విషయాల్లో ఒక మాట మెద డుకు ఎక్కిందో లేదో అని మళ్లీ రిపీట్ చేస్తున్నా.. ప్రస్తుతం అరెస్టైన 13 వందల మందిలో.. ప్రతి ఒక్కరిపై రౌడీషీట్ ఓపెన్ అవుతుంది. వీరిలో రిపీటెడ్ అఫెన్సెస్ చేసిన వారు ఉండొచ్చు. ఫస్ట్ టైమ్ ఇలాంటి అల్లర్లు చేసిన వారు ఉండొచ్చు.. బట్ ఎవ్వరిని వదలకుండా అందరిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తున్నారు.. అంటే మీ జీవితాలు ఇకపై ఎలా ఉండబోతున్నాయో అర్థం చేసు కోండి..ఇకపై నిత్యం పోలీసుల నిఘా ఉంటుంది.. తరుచూ విచారణకు వెళ్లాల్సి ఉంటుంది.. కౌన్సిలి ంగ్స్‌కు అటెండ్ అవ్వాల్సి ఉంటుంది. ఇవ్వన్ని చేయాలంటే.. మీరు రోజు చేసే పనులను మానుకోవాలి. తరుచూ పోలీస్ స్టేషన్‌లు, కోర్టుల చుట్టూ తిరగడం ఎంత కష్టంగా ఉంటుందో ఆలోచించుకోండి. వీటన్నింటితో పాటు మీకు రౌడీ షీటర్ అనే ట్యాగ్ ఒకటి తగిలిస్తారు.అల్లర్లు చేసిన వారంతా ఇప్పటికే జైలుకు చేరారు. అక్కడో ఇక్కడో మిగిలిన వారు.. కౌంటింగ్ రోజు తమ ప్రతాపాన్ని చూపాల నుకునే వారు.. ఇకపై తస్మాత్ జాగ్రత్త.. ఈ విషయాలను కాస్త మెదళ్లలోకి ఎక్కించుకోండి. కాదు.. కూడదు.. అంటే మీ బెండు తీసేందుకు ఏపీ పోలీ సులతో పాటు కేంద్ర బలగాలు సిద్ధంగా ఉన్నాయి. పోలీసుల వార్నింగ్ చూస్తు ంటే.. అస్సలు కనికరం చూపేలా కూడా కనిపించడం లేదు.. సో.. ఇకనైనా కాస్త ఆవేశంతో కాకుండా.. ఆలోచనతో ముందుకు వెళ్లండి.

## విజయవాడలో డయేరియా
# మరణాలు ఆందోళనకరం




సూర్య బ్యూరో. జూన్ 1 అమరావతి : విజయవాడలో డయేరియాతో వారం రోజుల వ్యవధిలో 9 మంది చనిపోవడంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. డయేరియా బారిన పడి ఇప్పటి వరకు 9 మంది చనిపోగా..బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కలుషిత నీరు సరఫరా కారణంగానే ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిందని..దీనిపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. డయేరియాతో కాకుండా ఇతర అనారోగ్య కారణాలతో వీరంతా చనిపోయారని అధికారులు చెప్పడం సరికాదని అన్నారు. కలుషిత నీటిపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ అధినేత ప్రభుత్వాన్ని కోరారు.

# ఏపీ ఎగ్జిట్ పోల్స్‌పై పేర్ని నాని స్పందన



సూర్య బ్యూరో. జూన్ 1 అమరావతి : ఏపీలో వైసీపీకి 13, టీడీపీ కూటమికి 12 లోక్ సభ స్థానాలు వస్తాయన్న ఓ సంస్థ ఎగ్జిట్ పోల్స్ పై పేర్ని నాని స్పందించారు. తమకు 20కి పైగా లోక్ సభ స్థానాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఆయా పోల్ ఏజెన్సీలు అనుసరించే శాస్త్రీయ విధానాల్లో లోపాల వల్ల ఓటర్లను అంచనా వేయడంలో పొరబడి ఉండొచ్చని అన్నారు. కానీ తమకు బలమైన నమ్మకం ఉందని, పోలింగ్ రోజున తమ పార్టీ తరఫున సొంతంగా ఎగ్జిట్ పోల్స్ రూపొందించుకున్నామని పేర్ని నాని వెల్లడించారు. దాని ప్రకారం వైసీపీకి 20 లోక్ సభ స్థానాలు తగ్గవని స్పష్టం చేశారు. ఇక, ఈసారి వైసీపీ, టీడీపీ మధ్య ఓట్ షేరింగ్ హోరాహోరీగా ఉందన్న వాదనలపైనా పేర్ని నాని స్పందించారు. 2014లో వైఎస్ జగన్ ఇమేజ్ ను, 2019 నుంచి 2024 ఎన్నికలకు వచ్చేటప్పటికి జనంలో జగన్ కు ఉన్న ఇమేజ్ ను 100 శాతం పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. 2014 పరిస్థితులనే ఇవాళ కూడా పరిగణనలోకి తీసుకోవాలనడం సరికాదని అభిప్రాయపడ్డారు. 2019 తర్వాత పాజిటివ్ ఓటు శాతం పెరుగుతూ వచ్చిందని పేర్ని నాని వివరించారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



సూర్య బ్యూరో. జూన్ 1 అమరావతి : తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. వీకెండ్ సెలవు దినాలు కావడంతో శ్రీవెంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో కొండపై ఉన్న అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. దీంతో ప్రస్తుతం భక్తులు శిలాతోరణం వరకు వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనం కోసం 24 గంటల నుంచి 30 గంటల వరకు సమయం పడుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. కాగా, శుక్రవారం స్వామివారిని 67,873 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 33,532 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. అలాగే భక్తులు సమర్పించిన కానుకల ద్వారా స్వామివారి హుండీకి రూ. 3.93 కోట్ల ఆదాయం సమకూరినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.

## విశాఖ భూముల వ్యవహారంలో
# సీఎస్ కీలక పాత్రధారి



సూర్య బ్యూరో. జూన్ 1 అమరావతి : విశాఖ భూముల వ్యవహారంలో సీఎస్ జవహర్ రెడ్డి పేరు వినిపిస్తున్న నేపథ్యంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మీడియా సమావేశం ఏర్పాటు చేసి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం అండగా, పేదల భూములు కొట్టేసేందుకు వైసీపీ పథక రచన చేసిందని, ఇందులో సీఎస్ జవహర్ రెడ్డి కీలక పాత్రధారి అని ఆరోపించారు. 800 ఎకరాలను సీఎస్, ఆయన తనయుడు, అతడి బినామీలు కొట్టేశారని జనసేన నేత మూర్తి యాదవ్ ఆరోపణలు చేస్తే... తమ తప్పులేదని నిరూపించుకోకుండా, మూర్తి యాదవ్ పై బెదిరింపులకు పాల్పడడం ఏంటని వర్ల రామయ్య మండిపడ్డారు. దాదాపు రూ.2 వేల కోట్ల విలువైన ఈ భూదందాపై గవర్నర్ జోక్యం చేసుకోవాలని, పూర్తిస్థాయి విచారణకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. సీఎస్ గా జవహర్ రెడ్డి కొనసాగితే మూర్తి యాదవ్ ప్రాణాలకు ముప్పు ఉందని వర్ల రామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూదందాపై ఏసీబీ వెంటనే సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ భూదందాలో త్రిలోక్ అనే వ్యక్తి పేరు వినిపిస్తోందని, ఈ వ్యక్తి విశాఖ, విజయనగరం జిల్లాల కలెక్టర్లకు ఎలా తెలుసో సీఎస్ చెప్పాలని నిలదీశారు. బి పట్టాలు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ భూముల వద్దకు వెళ్లి సీఎస్ పరిశీలించి వస్తారు... ఆ తర్వాత త్రిలోక్ గ్యాంగ్ అక్కడ గద్దలాగా వాలి పేదలను భ్రమలకు గురిచేసి ఆ భూములు కొట్టేస్తున్నారని వర్ల రామయ్య ఆరోపించారు. త్రిలోక్ ముఠా ఆ భూములకు కంచె వేయడానికి వెళితే అక్కడి రైతులు తిరగబడ్డారని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన సీఎస్ ఇలా చేయడం సబబేనా? అని ప్రశ్నించారు.

# గన్నవరం చేరుకున్న చంద్రబాబు

- సీఎం, సీఎం అంటూ హోరెత్తించిన టీడీపీ శ్రేణులు
- ఏపీలో 4న ఓట్ల లెక్కింపు ● నేడు ఎగ్జిట్ పోల్స్ విడుదల ● ఉత్సాహం మీదున్న టీడీపీ శ్రేణులు
- ఎన్టీఆర్ భవన్‌ను విద్యుత్ దీప కాంతులతో ముస్తాబు



జూన్ 4న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబు నేడు హైదరాబాద్ నుంచి ఉండవల్లి నివాసానికి తిరిగొచ్చారు. ఎగ్జిట్ పోల్స్ విడుదలైన నేపథ్యంలో ఉత్సాహంతో ఉన్న టీడీపీ శ్రేణులు గన్నవరం ఎయిర్ పోర్టులో చంద్రబాబుకు ఘనస్వాగతం పలికాయి. సీఎం, సీఎం అంటూ నినాదాలతో టీడీపీ నేతలు, కార్యకర్తలు హోరెత్తించారు. అటు, పార్టీ ప్రధాన కార్యాలయం ఎన్టీఆర్ ను భవన్ ను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. కాగా, చంద్రబాబుకు స్వాగతం పలకడానికి ఎయిర్ పోర్టుకు వచ్చిన వారిలో కొల్లు రవీంద్ర, దేవినేని ఉమా, యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణప్రసాద్, బోడె ప్రసాద్ తదితరులు ఉన్నారు. వారందరికీ అభివాదం చేస్తూ చంద్రబాబు ఉండవల్లి నివాసానికి వెళ్లారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 2 జూన్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 184

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ. నవమి ఉ.6.20, ఉత్తరాభాద్ర మ.2.29, వర్జ్యం మ.1.05 నుంచి 2.34 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.13 వరకు

## అటు కేంద్రంలో - ఇటు ఏపీలో

**ABP-CVoter Exit Poll**

ఆంధ్ర ప్రదేశ్ - మొత్తం సీట్లు -25

| ఏ పార్టీకి ఎన్ని? | | VOTE % |
|---|---|---|
| NDA | 21-25 | 52.9 |
| YSRCP | 0-4 | 41.7 |
| INC | 0 | 3.3 |

# ఎన్డీయేదే అధికారం

## తేల్చి చెప్పిన ఎగ్జిట్ పోల్స్ సర్వేలు





● 300లకుపైగా స్థానాల్లో కాషాయ పార్టీదే గెలుపు ● మెజార్టీ సర్వే సంస్థల స్పష్టీకరణ ● వైసిపి విజయం సాధిస్తుందన్న కొన్ని సంస్థలు ● అయినా ఈవిఎంలలో పార్టీల భవిష్యత్ ● పవన్, లోకేష్, బాబులకు భారీ మెజార్టీ రానున్నదని సంకేతాలు ● పలువురు మంత్రుల ఓటమి తథ్యమని స్పష్టీకరణ

*సార్వత్రిక సమరంలో తుది దశ పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఎన్డీయే కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని మెజారిటీ సర్వే సంస్థలు పేర్కొన్నాయి. రిపబ్లిక్-పీమార్క్, ఇండియా న్యూస్-డీ డైనమిక్స్, రిపబ్లిక్ భారత్-మ్యాట్రిజ్ చేసిన సర్వేలు 300లకు పైగా స్థానాల్లో కాషాయ పార్టీదే గెలుపు అని చెబుతున్నాయి. సుదీర్ఘంగా ఏడు దశల్లో సాగిన సార్వత్రిక ఎన్నికల సమరం తుది పోలింగ్ కూడా ముగిసింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ మళ్లీ ఎన్డీయేనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఊహిస్తున్నాయి. వరుసగా మూడోసారి మోదీ ప్రధాని పదవిని అధిరోహిస్తారని చెబుతున్నాయి.*

6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### కాకతీయులు చంపిన
## సమ్మక్క సారక్కలవైపే

● అమరవీరులంటే కేసీఆర్‌కు గౌరవం లేదు ● 2015లోనే అమరవీరుల స్తూపం నిర్మించాలని నేనే డిమాండ్ చేశాను ● తెలంగాణ సెక్రటేరియట్ లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం ● 9 నుంచి 12 ఎంపీ సీట్లు గెలుస్తాం ● మీడియాతో చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

కాకతీయులను చంపిన సమ్మక్క సారక్కలవైపే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజముద్ర నుంచి కాకతీయుల కళాతోరణం తొలగిస్తున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాకతీయుల కాలంలో ప్రతాపరుద్రుడితో పోరాడిన వీరవనితలు మేడారంలో కుంకుమ భరిణెలుగా మారిన విషయం తెలిసిందే.



6లో

### ముగిసిన లోక్‌సభ
## ఎన్నికల ఘట్టం

● దేశంలో ఈసారి ఏడు దశల్లో పోలింగ్ ● నేడు చివరి విడత పోలింగ్ ● సాయంత్రం 6 గంటలకు ముగిసిన ఓటింగ్ ● సాయంత్రం 5 గంటల వరకు 58.34 శాతం పోలింగ్ ● అందరి ఎదురు చూపులు జూన్ 4 కోసమే

*లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. మొత్తం 7 విడతల పోలింగ్ ఇవాళ్టితో (జూన్ 1) పూర్తంది. చివరి విడతలో 7 రాష్ట్రాలు ఓ కేంద్ర పాలిత ప్రాంతంలోని 57 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. ఈ విడతలోనే ప్రధాని నరేంద్ర మోదీ వారణాసి నుంచి బరిలో ఉన్నారు.*



6లో

## అంతా ఇంతే!



అంతా మన మన్‌కీ బాత్‌ను ఫాలో అయినట్టున్నారు సార్

## ఆసియాలోనే సంపన్నుడిగా అదానీ

● ప్రపంచ టాప్ బిలియనీర్ల జాబితాలో 11వ స్థానం ● బ్లూమ్ బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకటన

వివరాలు-5లో



## పీవోకే విదేశీ భూభాగమే..

● రావల్పిండిలో ఓ జర్నలిస్టును అపహరించిన ఐఎస్ఐ ● అతడిని కోర్టు ముందు హాజరుపరచాలంటూ భార్య పిటిషన్ ● జర్నలిస్టును పీఓకే పోలీసులు అరెస్టు చేశారన్న పాక్ అటార్నీ జనరల్ ● పీఓకే విదేశీ భూభాగమని, దానిపై హక్కు లేదని స్పష్టీకరణ

వివరాలు-6లో




## హైకోర్టులో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట



● వైద్య పరీక్షలు చేయించుకోవడానికి బెయిల్‌ను పొడిగించాలని కోరిన కేజ్రీవాల్ ● కేజ్రీవాల్ తన ఆరోగ్యం సహా పలు విషయాల్లో తప్పుడు ప్రకటనలు చేశారన్న ఈడీ న్యాయవాది ● అందుకే బెయిల్ ఇవ్వవద్దని కోరిన ఈడీ

6లో

## పోస్టల్ బ్యాలెట్లపై వైసీపీకి చుక్కెదురు



9లో

● పోస్టల్ బ్యాలెట్ పై ఏపీ హైకోర్టులో వైసీపీ పిటిషన్ ● ఈసీ నిబంధనలకు విరుద్ధంగా సీఈవో మెమో ఇచ్చారని ఆరోపణ ● తీర్పును నేటికి రిజర్వ్ చేసిన హైకోర్టు ● నేడు ఈసీ వాదనలతో ఏకీభవిస్తూ తీర్పు వెల్లడి

దక్షిణ గాజాలోని రఫాలో స్థానభ్రంశం చెందిన వారి శిబిరమైన తల్ అల్ సుల్తాన్ ప్రాంతంపై ఇజ్రాయిల్ చేసిన వైమానికదాడిలో దాడిలో అభమూ శుభమూ ఎరుగని పిల్లలు, అమాయక పౌరులు ప్రాణాలు కోల్పో వడం చాలా దిగ్భ్రాంతికరమైన సంఘటన. ఇందులో మహిళలు కూడా ఉన్నారు. ఈ ప్రాంతం ఉత్తర గాజా నుండి నిర్వాసితులైన ప్రజలకు ఆశ్రయం కల్పిస్తుంది. రఫా లోని ఆశ్రయాలలో ఉన్న మహిళలు పిల్లలపై దాడి చేయడం ఒక క్రూరమైన దారుణం. శిబిరంలో ఫోటోలు చాలా భయంకరంగా ఉన్నాయి. గాజాలో సురక్షితమైన స్థలం లేదని ఈ ఘటన మరోసారి నొక్కి చెప్పింది. శుక్రవారం నాడే అంతర్జాతీయ న్యాయస్థానం కొత్త తాత్కాలిక చర్యలను జారీ చేసింది. హేగ్లోని కోర్టు రఫా గవర్నట్లో సైనిక దాడిని తక్షణమే

## యుద్ధం ఆపండి

అపాలని జెనోసైడ్ కన్వెన్షన్ ప్రకారం తన బాధ్యతలకు కట్టుబడి ఉండాలని తెలిపింది. ఇది ఇజ్రాయెల్ను దక్షిణ గాజాలోని రఫాలో సైనిక కార్యకలాపాలను తక్షణమే ముగించాలని అత్యవసర సహాయ డెలివరీల కోసం ప్రభుత్వ సరిహద్దును తెరవాలని తెలిపిన తరు వాత ఈ దాడి జరిగింది. పాలస్తీనా ప్రజలకు ఈ ప్రాంతం సురక్షితమైన ప్రాంతంగా స్వయానా ఇజ్రా యిల్ తెలపడం గమనార్హం. ఈ దాడిని ప్రపంచంలోని అన్ని దేశాలు ముక్తకంఠంతో ఖండించాలి. ఈ ఘటనపై ఇజ్రాయిల్ ప్రధాని మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఇజ్రాయిల్ చెప్పిందికటి చేస్తుందొకటి అనే విషయం మరోసారి బయట పడింది. ఇజ్రాయెల్ ఉపయోగించే యుద్ధ పద్ధతులలో మార్పు ఏమీ కనిపించడం లేదు. ఇందులో పాలస్తీనా తప్పుకూడా ఉంది. మే 26న పాలస్తీనా సాయుధ గ్రూపులు ఇజ్రాయెల్లోని టెల్ అవీవ్ వైపు పెద్ద ఎత్తున రాకెట్లను ప్రయోగించాడం కూడా తప్పే ! ఇందులో అనేక మంది వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. కొన్ని గంటల తరువాత ఇజ్రాయెల్ విమానం నుండి ఆయుధాలు రఫాలోని అల్ హషాష్ ప్రాంతంలోని శిబిరాన్ని తాకాయి. మంటలు చెలరేగి అనేక పేలుళ్లు సంభవిం చాయి. ఇప్పటికే ఇజ్రాయెల్ సైనిక దాడులలో రోజు దాదాపు 36,000 మంది పాలస్తీనియన్లను చంపింది. బాంబు దాడి చేసిన ఎన్క్లేవ్లో విస్తృతమైన విధ్వంసం మరియు కరువు ఏర్పడింది. రఫా నివాసితుల కోసం ఇజ్రాయెల్ యొక్క తరలింపు ఆదేశాలు 8,00,000 కంటే ఎక్కువ మంది ప్రజలు అల్ మావాసి తీర ప్రాంతం వంటి ప్రదేశాలకు పారిపోయేలా చేసింది. వారికి వసతి కల్పించడానికి ప్రాథమిక అవసరాలు, సేవలు లేవు. హింస యొక్క ఘోరమైన ముప్పుతో పాటు గాజా ప్రజలకు కరువు ఇప్పటికీ రోజువారీ ప్ర మాదం అని మానవతావాదులు నొక్కి చెప్పారు. యు యన్ మానవ హక్కుల మండలిచే నియమి ంచబడిన ,ప్రత్యేక రిపోర్టర్లు నిర్దిష్ట నేపథ్య లేదా దేశ పరిస్థి తులను పర్యవేక్షించడానికి నివేదించడానికి తప్పని సరి. వారు యుయన్ సిబ్బంది కాదు. వారు జీతం తీసుకోకుండా వ్యక్తిగత హోదాలో సేవ చేస్తారు. రఫాలో దాడి తరువాత గ్రౌండ్లో ఉన్న మా సహో ద్యోగులతో కమ్యూనికేషన్ లేదు. మేము వారి స్థానాన్ని నిర్ధారించలేకపోయాము. వారి శ్రేయస్సుతో పాటు ఆ ప్రాంతంలో ఆశ్రయం పొందుతున్న నిర్వాసితులందరి శ్రేయస్సు గురించి చాలా ఆందోళన చెందుతున్నామని యు యన్ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. పాలస్తీనా సాయుధ సమూహాలు అంతర్జాతీయ మాన వతా చట్టాలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ అంతర్లీనంగా విచక్షణారహితంగా ఉన్న రాకెట్ల కాల్పులను ఆపాలి. బేషరతుగా బందీలందరినీ ఒకేసారి విడుదల చేయాలి. ఇజ్రాయెల్ పౌరులను రక్షించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. వారికి అవసరమైన మానవతా సహాయాన్ని పొందేలా చూడాలి. ఇజ్రాయెల్ చర్యలను ఇప్పుడు ఆపడానికి ప్రపంచవ్యాప్త చర్యలు అవసరం. అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశించినట్లుగా రఫా గవర్నరేట్లో సైనిక దాడిని నిలిపివేయాలి. ఈ ఘటనపై క్షుణ్ణంగా పారదర్శకంగా విచారణ జరపాలి. తప్పుకు బాధ్యులను పరిగణనలోకి తీసుకోవాలి. పౌరులకు మెరుగైన రక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి. పౌరులను రక్షించే ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఇరు పక్షాలకు కాల్పుల విరమణను అమలు చేయాలి. అందరూ కట్టుబడి ఉండే యుద్ధ నియమాలకు గౌరవం ఇవ్వాలి. మే 1 మరియు 23 మధ్య 31 సహాయ మిషన్లు యాక్సెస్ నిరాకరించబడ్డాయి. 40 విస్తృతమైన జాప్యాలు, సహాయక సిబ్బందిని నిర్బంధించాయి అని ఒసిహెచ్ఎ వర్గాలు చెప్పడం అందరకీ తెలిసిన విషయమే. ఇప్పటికైన ఆహారం మానవతా సామాగ్రి భారీ పరిమాణంలో గాజాలోకి ప్రవేశించడం ప్రారంభించకపోతే ఆకలి వ్యాపిస్తుంది. ఈజిప్టు నుండి కెరెమ్ షాలోమ్లోకి ప్రవేశించే మానవతా సామాగ్రిని అవసరమైన వారికి సురక్షితంగా పికప్ మరియు డెలివరీ చేయడానికి ఇజ్రాయెల్ అధికారులు తప్పనిసరిగా సహకరించాలి. మానవతా దృక్పథంతో ఎలాంటి అడ్డంకులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# నేడే తెలంగాణ పదేండ్ల పండగ

● 60 ఏళ్ల కొట్లాట, మూడు తరాల ఉద్యమం, తెలంగాణ ఏర్పాటు గల్లీ నుండి ఢిల్లీ దాకా ● మలి వడత తెలంగాణపోరాటంలో ● ఉద్యమంలో ఎన్నో బలిదానాలు ● అవరోధాలు, మరెన్నో అవమానాలు ● అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణకై తీర్మానాల ● మూజువాని ఓటుతో తెలంగాణ బిల్లు ఆమోదం ● 29వ రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ ● పదవ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున అమరులకు నివాళి ● ఉద్యమకారులకు సన్మానం ●రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ ● గేయ రచయిత అందెశ్రీకి, సంగీత దర్శకుడు కీరవాణి లకు సన్మానం

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
93916181



విలీనం చేసినప్పటినుండి 1954లో ఫజల్ అలీ కమిషన్ నుండి ప్రారంభమైన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నిరంతరం కొనసాగుతూనే ఉంది. తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్లో విలీనం చేసినప్పటి నుండి తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు నిరసనలు, నిరాశ నిస్పృహల మధ్య నిరసన గళం వినిపిస్తూనే ఉన్నారు. 1969 లో మొదటిసారి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎదిగి పడగా అప్పటి ప్రభుత్వం 369 మంది తెలంగాణ ఉద్యమకారులను కాల్చి చంపింది. ఆ తదుపరి తెలంగాణ ఉద్యమం పడిపోయింది. తెలుగు పడి లేచిన కడలి తరంగం తెలంగాణ రాష్ట్ర నినాదంగా మలి విడత ఉద్యమం రాజుకుంది. 1996లో మారోజు వీరన్న భువనగిరి వేదికగా తెలంగాణ జనసభ పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించడంతో మరొక్కసారి తెలంగాణ ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష బయటపడినట్లయింది. ఆ తదుపరి అన్ని రాజకీయ పార్టీలు అవసరం వచ్చినప్పుడల్లా తెలంగాణ వాదాన్ని నినాదన్ని వినిపిస్తూనే ఉన్నాయి
2001లో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కోసం తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు కేసీఆర్. అప్పటినుండి తెలంగాణ వాదం మరోసారి ప్రధాన కావడంతో 2004 సార్వత్రిక ఎన్నికల ముందు దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సందర్భంగా ప్రతి గ్రామాల తెలంగాణ వాదాన్ని వినిపించారు. దీంతో 2004 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అప్పటి నుండి ప్రధాన రాజకీయ పార్టీలు తెలంగాణ నినాదానికి కట్టుబడి పని చేస్తామని తెలంగాణ ఆవశ్యకత ప్రధానంగా మారింది. ఆ తదుపరి అధికారాన్ని కోల్పోయిన తెలుగుదేశం పార్టీ సైతం తెలంగాణకు అనుకూలంగా ఉందని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఉత్తరం ఇచ్చారు. అధికారంలో ఉన్న పార్టీ తెలంగాణ ఇవ్వట్లేదు అంటూ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వంలో నుండి బయటకు వచ్చింది. 2009 సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ టిడిపితో కలిసి పోటీ చేసి అధికారం రాలేకపోయినా తెలంగాణ వాదం నిలబడింది. 2009లో సీఎం రాజశేఖర్ రెడ్డి ఎలిపాడ్ ప్రమాదంలో మరణించగా ఆ తర్వాత తెలంగాణ వాదం మరింత రాజుకుంది. 2009 నవంబర్ 28వ తారీఖు నాడు తెలంగాణ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందంటూ కేసీఆర్ సిద్దిపేట వేదికగా ఆమర నిరాహార దీక్షకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా కేసీర్ ను అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారు. అక్కడ దీక్ష విరమించడానికి నిమ్మరసం తాగడంతో ఉస్మానియా యూనివర్సిటీ త పాటు కాకతీయ ఇతర యూనివర్సిటీలో విద్యార్థులంతా నిరసన గళాన్ని వినిపిస్తూ కేసీఆర్ దీక్ష కొనసాగించాలని ప్రకటించారు దీంతో కేసీఆర్ తన దీక్షను విరమించడం లేదంటూ ప్రకటన చేసి భీష్మిచి కూర్చున్నారు. ఆయనను అప్పటి సమైక్య ప్రభుత్వం నిమ్స్ కు తరలించింది. నిమ్స్ లో తెలంగాణ ఇచ్చేంతవరకు తాను దీక్ష విరమించబడునని కేసీఆర్ మొండి పట్టుతో ఉండడంతో కేంద్ర ప్రభుత్వ పెద్దలు డిసెంబర్ 9వ తేదీన ప్రభుత్వం సమైక్యవాదుల డిమాండ్ ను తలగుతూ డిసెంబర్ 23వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రకటన వెనక్కి తీసుకుంది. అప్పటి నుండి తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకమై ప్రొఫెసర్ జయశంకర్ సార్ నేతృత్వంలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న ప్రొఫెసర్ కోదండరాంలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా నియమించారు అప్పటినుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ఆందోళనకు శ్రీకారం చుట్టింది జేఏసీ. గ్రామ గ్రామాన జేఏసీలుగా ఏర్పడి రిలే నిరాహార దీక్షలు, నిరసనలు వంటావార్పు జేఏసీ పిలుపునిచ్చిన సాగర హారం, సమర దీక్ష, సహాయ నిరాకర లాంటి కార్యక్రమాలు చేపట్టారు. ఒకవైపు ఉద్యమం జరుగుతుండగానే కేంద్ర ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీని వేసి తెలంగాణ సీమాంధ్ర ప్రాంతాల్లో అభిప్రాయ సేకరణకు శ్రీకార చుట్టింది. శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు ద్వారా 2009 ఆఖరు పార్లమెంటు సమావేశాల్లో మూజువాని ఓటుతో తెలంగాణ బిల్లు ఆమోదం తెలపడంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటయింది. 2014 జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇతిగల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని చెప్పారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన తెలంగాణ ఖ్యాతిని చాటిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకునేలా, అందరి ఆమోదంతో రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన ఈ గీతాన్ని యథాతథంగా అమోదించినట్లు ప్రకటించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతో పాటు స్వరాలు కూర్చారు. సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సభలో ఉన్న మాజీ ఎంపీలు, ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు.
తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కీరవాణి సంగీత సారథ్యంలోని యువ గాయనీ గాయకుల బృందం ఆలపించిన ఈ గీతం అందరినీ అలరించింది. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రాష్ట్రానికి సంబంధించిన సంక్షిప్త రూపం టీఎస్ ను టీజీగా మార్చినట్లు సీఎం తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో పాటు అన్ని ప్రభుత్వ సంస్థలు టీజీగా మార్పు చేశామన్నారు. కేబినెట్ లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించటం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయం జరిగిందని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈసారి ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఘనంగా వేడుకలకు ఏర్పాట్లు చేశారు. జూన్ 2న ఉదయం 9.30కు గన్ పార్క్ లో అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పేరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం సోనియాగాంధీ ప్రసంగం, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫోటో సెషన్ అనంతరం కార్యక్రమం ముగుస్తుంది. జూన్ 2 సాయంత్రం ట్యాంక్ బండ్పై తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రారంభమవుతాయి. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం 6.30కు ముఖ్యమంత్రి ట్యాంక్ బండ్ కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శిస్తారు. అనంతరం తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వహిస్తారు. దాదాపు 700 మంది కళాకారులు ఇందులో పాల్గొంటారు. అనంతరం ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి. స్టేజ్ షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్ బండ్పై ఇటు చివర నుంచి అటు చివరి వారకు భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు. దాదాపు 5 వేల మంది ఇందులో పాల్గొంటారు. ఈ ఫ్లాగ్ వాక్ జరుగుతున్నంత సేపు జయ జయహే తెలంగాణ ఫుల్ వర్షన్ (13.30 నిమిషాల) గీతాన్ని విడుదల చేస్తారు. అదే వేదికపై తెలంగాణ కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణిలకు సన్మానం చేస్తారు. రాత్రి 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్ సాగరం మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణాసంచా (ఫైర్వర్క్స్) కార్యక్రమంతో వేడుకలను ముగిస్తారు.

# క్విట్ ఇం.డి.యా తప్పదా?

● తప్పటడుగులతో కుచించుకుపోయిన జాతీయ కాంగ్రెస్ పార్టీ ● ఆ పార్టీ నేతృత్వంలో రాజకీయ సమూహమే ఇండియా కూటమి ● ప్రధాన మంత్రిఅభ్యర్థిని మాత్రం ఎవరనేది ఇప్పటికీ ప్రకటించని ఇండియా ● అభ్యర్థి ఎవరు అవుతారో అర్థంకాని అయోమయంలో 41 రాజకీయ పార్టీ లు ● ఈశాన్యంతో సహా అక్కడక్కడా కాంగ్రెస్ బల ప్రదర్శనలు

నూతులపాటి రవికాంత్
970444108




నాడు,ఆగస్టు 8, 1942న, మహాత్మా గాంధీబ్రిటీష్ పాలన నుండి భారత్ ను విముక్తి చేయాలని ప్రజలందరికీ పిలుపునిచ్చి క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారు. నేడు, జులై 18, 2023 న భారత జాతీయకాంగ్రెస్ పార్టీ భారత దేశంలో ఉనికికోల్పోవటానికి నూతన ఉద్యమానికి శ్రీకారంచుట్టింది. అదే "నేషనల్ డెవలప్మెంటల్ ఇన్క్లూజివ్ అలయన్స్(ఇండియా)". ఒకప్పుడు దేశం లో పెక్కుసంవత్సరాలు ప్రభుత్వంలో ఉండి నేడు తప్పటడుగులతో అట్టడుగు స్థాయికి కుచించుకుపోతున్న "ఇండియన్ నేషనల్ కాంగ్రెస్" నేతృత్వంలో దేశంలోని అనేక రాజకీయ పార్టీల రాజకీయ సమూహమే ఇండియా కూటమి. ఈ కూటమి 2024 భారతసార్వత్రిక ఎన్నికలలో "భారతీయ జనతా పార్టీ" నేతృత్వంలోని అధికార "నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్" ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోటీ చేసి గెలిచి అధికారంలోకి రావాలనే ఆలోచనతో ఏర్పాటైనది. ఈ కూటమి మొదటిలో 41 రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేశారు. దేశ వ్యాప్తంగా బిజెపికి వ్యతిరేకంగా వివిధ నగరాలలో మీటింగ్ లు ఏర్పాటు చేసికూటమికి ఛైర్ పర్సన్ నికూడా ఎన్నుకున్నారు కానీ ప్రధాన మంత్రి అభ్యర్థిని మాత్రం ఎవరనేది ఇప్పటికీ ప్రకటించలేదు. 2024 లో ఇండియా కూటమిఅధికారంలోకి వస్తే ప్రధాన మంత్రి అభ్యర్థి ఎవరు అవుతారో అర్థంకాని అయోమయంలో 41 రాజకీయ పార్టీ అధినాయకులకు ఆదినుండి ఆలోచన ఉండేది, కారణం ఎన్.డి.ఎకూటమి తరుపున ఒకే ఒక్క అభ్యర్థినిప్రధాన మంత్రి గా ప్రకటించటం, ఆఅభ్యర్థి కూడా ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ననే ఆమోదించటంజరిగిపోయింది. ఇండియాకూటమి భవిష్యత్తును ముందే ఊహించిన బీహార్ కు చెందిన జనతాదళ్(యునైటెడ్) నేత ముఖ్యమంత్రి నితీష్కుమార్ కూటమికి గుడ్ బై చెప్పేసారు...ఆ వెనుకే ఉత్తర్ప్రదేశ్ కు చెందిన రాష్ట్రీయలోక్ దళ్ పార్టీ, అప్నాదళ్(కామెరావాడి) పార్టీ, జనవాది పార్టీ (సోషలిస్ట్) లు కూడా హస్తంచెయ్యిని వదిలేశారు. 4 పార్టీ లు వైదొలిగిన తరవాతఇక మిగిలింది 37 పార్టీలు అయ్యాయి. ఈ 37 లో కేవలం3 పార్టీలు మాత్రమే జాతీయ హోదా కలిగి ఉన్నాయిఅవి 1. భారతజాతీయ కాంగ్రెస్, 2. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్),3. ఆమ్ ఆద్మీ పార్టీలు మాత్రమే.ఇక రాష్ట్ర పార్టీలు గా హోదా కలిగిన1. ద్రావిడ మున్నేట్ర కళగం (ఎమ్.కె.స్టాలిన్)-తమిళనాడులో అధికారం2. ఝార?ండ్ముక్తి మోర్చా (హేమంత్ సొరేన్) - ఝార?ండ్ లో అధికారం, 3. సమాజ్వాదీ పార్టీ (అఖిలేష్ యాదవ్) ఉత్తర్ ప్రదేశ్ లో 4. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్) మహారాష్ట్రలో 5. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా6. జమ్మూ%ు% కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు (ఫారూఖ్ అబ్దుల్లా) జమ్మూ కాశ్మీర్ లో 7. రాష్ట్రీయ జనతా దళ్ (లాలూప్రసాద్ యాదవ్) బీహార్ లో 8. శివసేన (ఉద్ధవ్ బాలసాహెబ్ థాక్రే) మహారాష్ట్ర లో 9. అల్ ఇండియా తృణమూల్కాంగ్రెస్ (మమతా బెనర్జీ) వెస్ట్బెంగాల్ లో అధికారం 10. జమ్మూ%ు% కాశ్మీర్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (మెహబూబా ముఫ్తి) జమ్మూ కాశ్మీర్ లో ఈ 10 మాత్రమేఆయా రాష్ట్రాలలో ఇంతకుముందు ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. ప్రస్తుతం కూడా సింహ భాగంఆ రాష్ట్రాలలో ఈ పార్టీ లకుపట్టు ఉన్నది.ఇక మిగిలిన 24 పార్టీలను పరిశీలిస్తే ... 1. ఆల్ ఇండియా ఫార్వర్డ్బ్లాక్, 2. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) లిబరేషన్, 3. రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, 4. కేరళ కాంగ్రెస్ (ఎం),5. విదుతలై చిరుతైగల్ కట్చి, 6. మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కజగం, 7. కేరళ కాంగ్రెస్, 8. ఇండియన్యూనియన్ ముస్లిం లీగ్, 9. రాష్ట్రీయ లోక్తాంత్రిక్ పార్టీ, 10. మనితానేయ మక్కల్ కట్చి, 11. కొంగునాడు మక్కల్ దేశియా కట్చి, 12. పిసెంట్ అండ్ వర్కర్స్ పార్టీ,13. రైజోర్ దాల్, 14. అస్సాం జాతీయ పరిషత్, 15. అంచాలిక్ గణ మోర్చా, 16. ఆల్పార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్స్,17. గోవా ఫార్వర్డ్ పార్టీ, 18. హమ్రో పార్టీ, 19. మక్కల్ నీది మైయం, 20. మహాన్దళ్21. వికాశీల్ఇన్సాన్ పార్టీ, 22. పూర్వాంచల్ లోక్ పరిషత్, 23. జాతీయదళ్ అస్సాం, 24. సమాజ్ వాదీ గణరాజ్య పార్టీ,ఈ 24 పార్టీలలో ఒక 7 పార్టీలకు 1 లేదారెండు సీట్లు గెలవగలిగే బలం మాత్రమే ఉన్నది.మిగిలిన 17 పార్టీలకు కేవలం ఓట్లు తప్ప సీట్లు వచ్చేస్థాయి కాదు. ఈ అన్నీ పార్టీలసమూహమే "ఇండియా కూటమి".ప్రత్యర్థిఎన్డీయే కూటమిపై ఇండియా కూటమి సభ్యులు పోటీ చేస్తూనే, ఇండియాకూటమిలో ఉన్న వారి మిత్రపార్టీ సభ్యులు ఒకరిపై ఒకరు పోటీ చేశారు.వాటిని పరిశీలిస్తే అండమాన్ నికోబార్ దీవుల్లో ఉన్న ఒకే ఒక్కస్థానానికి ఇండియా కూటమిలో సభ్యులుగా ఉన్న జాతీయ కాంగ్రెస్,సిపిఎం లు పోటీ పడుతున్నారు.ఇక రాష్ట్రాల వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్ లో 14 స్థానాలలో ఇండియా కూటమి సభ్యులే తలపడుతున్నారు. అస్సాం లో 6 స్థానాలలో, బీహార్లో 1, గుజరాత్ లో 1, హర్యానాలో 1, జమ్మూ కాశ్మీర్ లో 3, ఝార?ండ్ లో 5, కర్ణాటక లో 1, కేరళలో అయితే 20 కి 20 స్థానాలలో కాంగ్రెస్, సిపిఎం ఒకరిపై ఒకరు పోటీ చేసుకుంటున్నారు.లక్షద్వీప్ లో 1, మధ్య ప్రదేశ్ లో3, మహారాష్ట్ర లో 10, మేఘాలయాలో 1, ఢిల్లీ లో 2, ఒడిషా లో 4, చత్తీస్ ఘడ్ లో 1, పంజాబ్లో 13 కి 13 స్థానాల్లో కాంగ్రెస్ కి ఆమ్ ఆద్మీపార్టీ కి పోటీ, తెలంగాణలో10, ఉత్తర్ ప్రదేశ్ లో 11, ఇక పశ్చిమ బెంగాల్లో విచిత్రమైన పరిస్థితి. ఇండియా కూటమి పేరు ప్రతిపాదించిన మమతబెనర్జీ నే ఆ రాష్ట్రంలోతృణమూల్ కాంగ్రెస్ తప్ప మరే పార్టీపోటీ చేయదని, 42 స్థానాల్లో టీఎంసీ నే పోటీ చేస్తున్నది.దేశం మొత్తంగా ఉన్న 543 లోక్ సభ సీట్లలో151 స్థానాలలో ఇండియా కూటమి పార్టీ సభ్యులు ఒకరిపై ఒకరు పోటీ చేసుకుంటున్నారు.ఇంకోవిచిత్రమేమంటే దేశ వ్యాప్తంగా ఇండియాకూటమి లో సభ్యులుగా ఉన్నఅన్నీ రాజకీయ పార్టీలు జాతీయ స్థాయిలో తోక చుక్కలా మెరిసివెళ్ళేవే.ఇక ఆయా రాష్ట్రాల కూటములనుఒక్కసారి పరిశీలిస్తే ఒక్కో రాష్ట్రానికి ఒక్కో కూటమి, ఉదాహరణకి కేరళ లో కాంగ్రెస్నేతృత్వంలోని యుడిఎఫ్, సిపిఎం నేతృత్వంలోని ఎల్డిఎఫ్. ఈ రెండు కూటములలోఒక్కో కూటమిలో డజను పార్టీ లుఉంటాయి. కేరళ రాష్ట్రం లోపలఈ రెండు కూటములు ఒక యుద్ధ వాతావరణంతలపిస్తోంది. ఇక పశ్చిమ బెంగాల్లో అయితే మరీ దారుణం మమతబెనర్జి నాయకత్వంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) కూటమిలో ఉండి కూడా తన మిత్రపక్షాలకు ఒక్క సీట్ కూడాఇవ్వకుండా పోటీ చేస్తోంది. ఇక్కడకాంగ్రెస్ విడిగా పోటీ చేసింది. ఇక కమ్యూనిస్టుల "లెఫ్ట్ ఫ్రంట్" నుండి లెఫ్ట్ సంబంధిత పార్టీలు వేరుగా పోటీ చేసుకున్నారు. ఇదేమికూటమి ధర్మమో అంతు చిక్కడం లేదు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమి నామకరణం చేసింది కూడాను మమతా బెనర్జీ నేఅవ్వటం మరో విశేషం. ఈపరిణామాలు దేనికి నాంది?.పంజాబ్మరో ప్రతీక, ఇక్కడ కూడా బెంగాల్ పరిస్థితే.13 స్థానాలు ఉన్న ఈ రాష్ట్రంలోమొత్తం ఆమ్ ఆద్మీ పార్టీమాత్రమే పోటీ చేస్తోంది. ఇకజమ్మూలో ఒమర్ అబ్దుల్లా, మెహబూబాముఫ్తి ల మధ్యనే పోటీ,వీరిద్దరూ ఇండియా కూటమికి చెందిన వారు కావటం విశేషం.మహారాష్ట్ర మూడు ముక్కలాట అయింది.ఇక్కడ ఉద్ధవ్ థాక్రే శివసేన, సిపిఎం, సీపీఐ, ఏఐఎఫ్బి, కాంగ్రెస్ పార్టీల మధ్యే పోటీ. కాంగ్రెస్ కనుమరుగైన రాష్ట్రాలు తమిళనాడు లో డిఎంకె ఆధీనంలోఝార?ండ్ లో జేఎంఎం ఆధీనంలో,ఒరిస్సాలో ఒంటరిగా, గుజరాత్ లో మొత్తం ఖాళీపేలవతో, ఆంధ్రప్రదేశ్ అంతులేని కథగా, ఉచిత కష్టాల కడలిలోకర్ణాటక, తెలంగాణ పరిస్థితి. ఉత్తర భారత రాష్ట్రాలలో అక్కడఅక్కడా మాత్రమే ప్రభావం చూపుతుంది. మిగిలిన రాష్ట్రాలైన మధ్య ప్రదేశ్, రాజస్థాన్లోనే ఒక మాదిరి అక్కడక్కడా కాంగ్రెస్ బల ప్రదర్శన ఇస్తుంది. ఈశాన్య రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి.మొత్తానికి దేశం మొత్తం గాఇండియా కూటమి లో కొన్ని చోట్లకాంగ్రెస్ పెద్దన్నగా, కొన్ని చోట్ల చిన్నన్నగా, అసలు కొన్ని చోట్లఉత్సవ విగ్రహంగా తమ మిత్ర,శత్రువులతోపోటీ పడుతున్నారు. పటుత్వం,నమ్మకం లేని పొత్తులకి ఇండియాకూటమి వేదిక అవటం విచిత్రంగా ఉన్నది.ఇక ఈ కూటమి ప్రచారవ్యవహారాలు కూడా బోజపురి సినిమాలాతలపిస్తాయి, కేరళలోని వయనాడ్ లో పోటీ చేస్తున్నదికాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్గాంధీ, ఇక ఈయనకి పోటీగా సీపీఐ నుండి ఆ పార్టీ అగ్రనాయకుడు డి.రాజా స్వయానసతీమణి అన్నీ రాజా పోటీ చేస్తున్నారు.వయనాడ్ లో ఒకరిపై ఒకరుప్రచారం లో విరుచుకుపడతారు.

# అతి విశ్వాసమా? ఆత్మ నిబ్బరం కోసమా ?

● 151 పైమాటే నంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ ● పెరిగిన ఓటింగ్ అంతా తమదేనంటూ లెక్కలు ● విజయం మాదే నంటున్న కూటమి నేతలుసర్వేలు ● సైతం కూటమికే పట్టమంటూ నివేదికలు ● తటస్థ ఓటర్లే ఎవరి గెలుపుకైనా ఆధారమన్నది యదార్థం

కైలసాని శివప్రసాద్
9440203999

నాడు,ఆగస్టు 8, 1942న, మహాత్మా గాంధీబ్రిటీష్ పాలన నుండి భారత్ ను విముక్తి చేయాలని ప్రజలందరికీ పిలుపునిచ్చి క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారు. నేడు, జులై 18, 2023 న భారత జాతీయకాంగ్రెస్ పార్టీ భారత దేశంలో ఉనికికోల్పోవటానికి నూతన ఉద్యమానికి శ్రీకారంచుట్టింది. అదే "నేషనల్ డెవలప్మెంటల్ ఇన్క్లూజివ్ అలయన్స్(ఇండియా)". ఒకప్పుడు దేశం లో పెక్కుసంవత్సరాలు ప్రభుత్వంలో ఉండి నేడు తప్పటడుగులతో అట్టడుగు స్థాయికి కుచించుకుపోతున్న "ఇండియన్ నేషనల్ కాంగ్రెస్" నేతృత్వంలో దేశంలోని అనేక రాజకీయ పార్టీల రాజకీయ సమూహమే ఇండియా కూటమి. ఈ కూటమి 2024 భారతసార్వత్రిక ఎన్నికలలో "భారతీయ జనతా పార్టీ" నేతృత్వంలోని అధికార "నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్" ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోటీ చేసి గెలిచి అధికారంలోకి రావాలనే ఆలోచనతో ఏర్పాటైనది. ఈ కూటమి మొదటిలో 41 రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేశారు. దేశ వ్యాప్తంగా బిజెపికి వ్యతిరేకంగా వివిధ నగరాలలో మీటింగ్ లు ఏర్పాటు చేసికూటమికి ఛైర్ పర్సన్ నికూడా ఎన్నుకున్నారు కానీ ప్రధాన మంత్రి అభ్యర్థిని మాత్రం ఎవరనేది ఇప్పటికీ ప్రకటించలేదు. 2024 లో ఇండియా కూటమిఅధికారంలోకి వస్తే ప్రధాన మంత్రి అభ్యర్థి ఎవరు అవుతారో అర్థంకాని అయోమయంలో 41 రాజకీయ పార్టీ అధినాయకులకు ఆదినుండి ఆలోచన ఉండేది, కారణం ఎన్.డి.ఎకూటమి తరుపున ఒకే ఒక్క అభ్యర్థినిప్రధాన మంత్రి గా ప్రకటించటం, ఆఅభ్యర్థి కూడా ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ననే ఆమోదించటంజరిగిపోయింది. ఇండియాకూటమి భవిష్యత్తును ముందే ఊహించిన బీహార్ కు చెందిన జనతాదళ్(యునైటెడ్) నేత ముఖ్యమంత్రి నితీష్కుమార్ కూటమికి



గుడ్ బై చెప్పేసారు...ఆ వెనుకే ఉత్తర్ప్రదేశ్ కు చెందిన రాష్ట్రీయలోక్ దళ్ పార్టీ, అప్నాదళ్(కామెరావాడి) పార్టీ, జనవాది పార్టీ (సోషలిస్ట్) లు కూడా హస్తంచెయ్యిని వదిలేశారు. 4 పార్టీ లు వైదొలిగిన తరవాతఇక మిగిలింది 37 పార్టీలు అయ్యాయి. ఈ 37 లో కేవలం3 పార్టీలు మాత్రమే జాతీయ హోదా కలిగి ఉన్నాయిఅవి 1. భారతజాతీయ కాంగ్రెస్, 2. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్),3. ఆమ్ ఆద్మీ పార్టీలు మాత్రమే.ఇక రాష్ట్ర పార్టీలు గా హోదా కలిగిన1. ద్రావిడ మున్నేట్ర కళగం (ఎమ్.కె.స్టాలిన్)-తమిళనాడులో అధికారం2.

(మిగత రేపటి సంచికలో)

# బెయిల్‌పై కేజ్రీవాల్‌కు దక్కని ఊరట



ఢిల్లీ: మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో బెయిల్ విషయంలో ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు ఊరట దక్కలేదు. ఆయన మధ్యంతర బెయిల్ పిటిషన్పై ఢిల్లీ కోర్టు జూన్ 5న నిర్ణయం తీసుకోనుంది. ఆ రోజు తీర్పు వెలువరించనుంది. దీంతో కేజ్రీవాల్ రేపు జైలు అధికారుల ముందు లొంగిపోవాల్సిఉంది మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తనఅరెస్టును సవాల్‌చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ..కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. నేటితో ఆ బెయిల్ గడువు ముగిసింది.

ఈ నేపథ్యంలోనే బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్ను మరో ఏడు రోజుల పాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఢిల్లీ కోర్టును ఆశ్రయించా రు. దానిపై ఈ రోజు విచారణ జరిగిందివిచారణ సమయంలో కేజ్రీవాల్ కు ఈడీ బెయిల్ వ్యతిరేకించింది. ఆయన వాస్తవాలను తొక్కిపట్టి, తన ఆరోగ్యంతో సహా పలు విషయాల్లో తప్పుడు ప్రకటనలు చేశారని దర్యాప్తు సంస్థ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు.

ఆరోగ్య కారణాలతో బెయిల్ ఇవ్వాలని సీఎం తరఫు న్యాయవాది కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు.. తీర్పును జూన్ 5కు వాయిదా వేసింది.

# యూకే నుంచి 100 టన్నుల బంగారాన్ని తీసుకొచ్చిన ఆర్బీఐ




- యూకే నుంచి 100 టన్నుల బంగారాన్ని తీసుకొచ్చిన ఆర్బీఐ
- దేశీయంగా బంగారం ధరల నియంత్రణ కోసమే దేశీయ నిల్వలు
- బులియన్ మార్కెట్ పటిష్ఠతకు వాడుకునే అవకాశం
- ఆర్బీఐ వద్ద 22.10 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వలు
- సగానికి పైగా విదేశాల్లో నిల్వ ఉంచిన కేంద్ర బ్యాంక్

న్యూఢిల్లీ... దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరో కీలక చర్యకు ఉపక్రమించింది. యూకేలో నిల్వ చేసిన 100 మెట్రిక్ టన్నుల బంగారాన్ని ఆర్థిక సంవత్సరం 2024లో దేశీయ మార్కెట్‌లోకి ఆర్బీఐ తరలించింది. 1991లో 'విదేశీ మారక ద్రవ్య సంక్షోభం' నివారణకు పెద్ద మొత్తంలో బంగారాన్ని ఉపయోగించగా.. తిరిగి మళ్లీ ఇప్పుడే భారీ స్థాయిలో పసిడిని కేంద్ర బ్యాంక్ కదిలించింది. అయితే ఇంత బంగారాన్ని ఆర్బీఐ ఏం చేస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది.కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి అందుబాటులో ఉన్న నిల్వలను దేశీయంగా బంగారం ధరలను నియంత్రించేందుకు ఆర్బీఐ ఉపయోగించుకోవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా గోల్డ్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ (జీఈటీఎఫ్) వంటి పెట్టుబడి సాధనాలకు అధిక డిమాండ్ ఏర్పడేలా చేయవచ్చునని పేర్కొంటున్నారు. అంతేకాదు.. దేశీయంగా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలు అందుబాటులో ఉంటే స్థానిక బులియన్ మార్కెట్‌ను బలోపేతం చేసేందుకు సాయపడుతుందని అంటున్నారు.

### ఆర్బీఐ వద్ద ఎంత బంగారం ఉంది?

మార్చి 2024 నాటికి ఆర్బీఐ వద్ద మొత్తం 822.10 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఈ నిల్వలు విదేశాల్లోనూ పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఇతర దేశాల మాదిరిగానే భారత్ కూడా 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' వంటి ఇతర దేశాల బ్యాంకుల్లో పసిడిని భద్రపరిచింది. తాజాగా ఇంగ్లండ్ నుంచి 100 మెట్రిక్ టన్నుల బంగారాన్ని భారత మార్కెట్‌లోకి తరలించడంతో దేశీయ నిల్వ చేసిన బంగారం మొత్తం పరిమాణం 408 మెట్రిక్ టన్నులకు చేరింది. దీంతో దేశీయంగా, విదేశాల్లో ఉన్న బంగారం నిల్వలు దాదాపు సమానం అయ్యాయి. భారత్‌లో నిల్వ ఉంచిన బంగారంలో 308 మెట్రిక్ టన్నులను నోట్ల జారీ కోసం, మరో 100.28 టన్నుల పసిడి దేశీయ బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్ ఆస్తిగా ఉన్నాయని గురువారం ఆర్బీఐ విడుదల చేసిన వార్షిక నివేదిక పేర్కొంది. ఇక విదేశాల్లో మొత్తం 413.79 మెట్రిక్ టన్నుల పసిడి నిల్వలు ఉన్నాయని స్పష్టం చేసింది

### ఆర్బీఐ బంగారాన్ని విదేశాల్లో ఎందుకు నిల్వ చేస్తుంది?

కేంద్ర బ్యాంక్ ఆర్బీఐ విదేశాల్లో బంగారాన్ని నిల్వచేయడానికి పలు కారణాలు ఉన్నాయి. చారిత్రాత్మకంగా చూసుకుంటే.. 1990-91లో విదేశీ మారకద్రవ్య సంక్షోభం నివారణకు భారత్ తన బంగారం నిల్వల్లో కొంత భాగాన్ని 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్'కు తాకట్టు పెట్టి 405 మిలియన్ డాలర్ల రుణాన్ని తీసుకుంది. అయితే ఈ రుణాన్ని నవంబర్ 1991 నాటికి తిరిగి చెల్లించింది. అయితే అప్పటి రవాణా కారణాల రీత్యా బంగారాన్ని భారత్‌కు తరలించేందుకు ఆర్బీఐ వెనుకడుగు వేసింది. దీంతో యూకేలోనే ఉంచాలని నిర్ణయించింది. మరోవైపు విదేశాలలో నిల్వ చేసిన బంగారాన్ని సులభంగా ట్రేడింగ్ చేసుకునే అవకాశం ఉండడం, ఎక్స్ఛేంజ్‌లు, లాభాల స్వీకరణ కూడా సులభంగా ఉండడంతో అప్పట్లో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. దాంతో అప్పటినుంచి అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బంగారాన్ని కొనుగోలు చేసి విదేశాలలోనే నిల్వ చేయడం మొదలుపెట్టింది.అయితే విదేశాలలో బంగారాన్ని నిల్వ చేయడం ప్రమాదకరమనే విషయాన్ని ఆర్బీఐ ఇటీవలే గుర్తించింది. ముఖ్యంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల సమయంలో విదేశాల్లో బంగారం నిల్వలు అంత క్షేమం కాదని భావించింది. ఇటీవల ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో పాశ్చాత్య దేశాలు తమ బ్యాంకుల్లో నిల్వ ఉన్న రష్యన్ ఆస్తులను స్తంభింపజేయడాన్ని ఆర్బీఐ క్షుణ్ణంగా గమనించింది. విదేశాలలో నిల్వ ఉన్న ఆస్తుల భద్రతపై ఆందోళన చెందిన ఆర్బీఐ.. యూకే నుంచి బంగారాన్ని స్వదేశానికి తరలించేందుకు నిర్ణయం తీసుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# గెలిచేది పక్కాగా మేమే

- కచ్చితంగా గెలుస్తానని ధీమా
- నటి కంగనా రనౌత్
- అంతటా మో దీ వేవ్ కనిపిస్తోంది




మండి : బీజేపీ ఎంపీ అభ్యర్థి కంగనా రనౌత్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో మండి నియోజకవర్గం నుంచి బరిలో దిగారు కంగనా. చివరి విడత పోలింగ్ జరుగుతున్న రాష్ట్రాల్లో జాబితాలో హిమాచల్ ప్రదేశ్ కూడా ఉంది. ఈ క్రమంలోనే ఆమె ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రజాస్వామ్య పండుగలో అందరూ పాలు పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. హిమాచల్ ప్రదేశ్‌లోనూ మోదీ వేవ్ కనిపిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలోని నాలుగు ఎంపీ స్థానాలనూ గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

"నా ఓటు హక్కుని నేను వినియోగించుకున్నాను. ఎన్నికలంటే ప్రజాస్వామ్య పండుగ. అందరూ తప్పనిసరిగా ఇందులో పాల్గొనాలి. ఓటు వేయాలి. హిమాచల్‌ప్రదేశ్‌లో మోదీ వేవ్ కనిపిస్తోంది. మండి నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారని అనుకుంటున్నాను. రాష్ట్రంలోని నాలుగు ఎంపీ స్థానాలనూ గెలుచుకుంటామన్న నమ్మకముంది. 400 సీట్ల లక్ష్యాన్నీ సాధిస్తాం" అని అన్నారు బీజేపీ ఎంపీ అభ్యర్థి కంగనా రనౌత్ మండి నియోజకవర్గంలో కంగనాకి రనౌత్‌కి ప్రత్యర్థిగా విక్రమాదిత్య సింగ్ బరిలోకి దిగారు. విక్రమాదిత్య హిమాచల్ మాజీ ముఖ్యమంత్రి వీరభద్ర సింగ్ కొడుకు కావడం వల్ల ప్రజలు ఆయనకే మొగ్గు చూపుతారని కాంగ్రెస్ పార్టీ బలంగా నమ్ముతోంది. ఇక కంగనా విషయానికొస్తే తన వ్యక్తిగత చరిష్మాతో పాటు ప్రధాని మోదీ క్రేజ్, రామ మందిర నిర్మాణం లాంటి అంశాలు కలిసొచ్చే అవకాశముంది. నిజానికి మండి నియోజకవర్గం కాంగ్రెస్‌కి కంచుకోట లాంటిది. అందుకే కంగనాని ఇక్కడే నిలబెట్టింది బీజేపీ.

# నుదుటన విభూది, చేతిలో జపమాల

- కన్యాకుమారిలో ముగిసిన 3 రోజుల ప్రధాని మోడీ ధ్యానం..!
- వివేకానంద రాక్ మెమోరియల్‌లో ప్రధానమంత్రి సూర్యోదయ వీక్షణం
- సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పణ



కన్యాకుమారి.... కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్యానం కొనసాగుతోంది. ఇవాళ ఉదయాన్నే నిద్రలేచాక సముద్రతీరం నుంచి సూర్యోదయాన్ని వీక్షించి.. సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించారు. పూజాధి కార్యక్రమాలు పూర్తి చేసుకున్నారు. కాసేపు ప్రాణాయామం చేసిన మోదీ ధ్యానముద్రకు ఉపక్రమించారు. తర్వాత మెడిటేషన్ హాల్‌కి చేరుకున్నారు. మధ్యాహ్నం వరకూ ఇక్కడే దీక్ష చేస్తారు. ఇవాళ దీక్ష ముగిశాక 133 అడుగుల తిరువళ్లువర్ విగ్రహం దగ్గరకు వెళ్లి అంజలి ఘటిస్తారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజీగా గడిపిన నరేంద్ర మోదీ, 45 గంటలపాటు ధ్యానంలో గడపాలని నిర్ణయించుకున్నారు.

ఆఖరు విడత ఎన్నికల ప్రచారం తర్వాత గురువారమే కన్యాకుమారికి చేరుకున్నారు. ముందు భగవతి అమ్మన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఫెర్రీలో వివేకానందుడి విగ్రహం వద్దకు చేరుకుని ధ్యాన మండపంలో రామకృష్ణ పరమహంస, మాతా శారదాదేవి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. తర్వాత వివేకానందుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ధ్యానముద్రలోకి వెళ్లారుగురువారం సాయంత్రం అలా గడిస్తే.. శుక్రవారం అంతా కూడా మోడీ ధ్యానం కొనసాగించారు. శనివారం మధ్యాహ్నంతో ప్రధాని నరేంద్ర మోదీ ధ్యానం ముగించారు. నుదుటిన విభూది నామాలతో, చేతిలో జపమాలతో, ప్రశాంత వదనంతో ప్రధాని మోదీ పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణంలో కనిపించారు. మోదీ ధ్యానం చేస్తున్న ప్రాంతంలో 3 అంచెల భద్రత కల్పించారు మెడిటేషన్ కోసం వచ్చిన మోదీ మొదటి రోజు తెల్లటి దుస్తులు ధరించి కనిపించించారు. శుక్రవారం కాషాయ వస్త్రాలతో జపం కొనసాగించారు. ఇవాళ గంధం రంగు బట్టల్లో పూర్తి యోగిలా కనిపించారు

# పీవోకే విదేశీ భూభాగమే..

### అంగీకరించిన పాకిస్థాన్

### ఇస్లామాబాద్ హైకోర్టు లో అంగీకరించిన పాకిస్థాన్ ప్రభుత్వం




ఇస్లామాబాద్: పాక్ ఆక్రమిత కశ్మీర్ విదేశీ భూభాగమని పాకిస్థాన్ ప్రభుత్వం ఇస్లామాబాద్ హై కోర్టులో అంగీకరించింది. అక్కడ పాకిస్థాన్ చట్టాలు చెల్లబోవని చెప్పింది. పాత్రికేయుడి కిడ్నాప్ కేసుపై శుక్రవారం విచారణ సందర్భంగా పాకిస్థాన్ అదనపు అటార్నీ జనరల్ ఇస్లామాబాద్ కోర్టులో ఈమేరకు వ్యాఖ్యానించారు. రావల్పిండిలోని తన ఇంట్లో ఉన్న అహ్మద్ ఫర్హద్ షా అనే పాత్రికేయుడిని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ సంస్థ మే 15న కిడ్నాప్ చేసింది. దీనిపై ఆయన భార్య అక్కడి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మోసిన్ అక్తర్ కయాని నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. అహ్మద్ ఫర్హద్‌ను కోర్టు ఎదుట ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన అదనపు అటార్నీ జనరల్.. ప్రస్తుతం అహ్మద్ 'పీవోకే'లో పోలీస్ కస్టడీలో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. అది విదేశీ భూభాగమని, అక్కడ ప్రత్యేక రాజ్యాంగం, చట్టాలు ఉంటాయని, పాకిస్థాన్ చట్టాలు చెల్లబోవని చెప్పారు. అందువల్ల అతడిని కోర్టు ఎదుట ప్రవేశపెట్టడం కుదరదని వివరించారు. దీనిపై స్పందించిన జస్టిస్ కయానీ ఒకవేళ పీవోకే విదేశీ భూభాగమైతే.. పాకిస్థాన్ రేంజర్లు, పాక్ మిలటరీ ఎందుకు ఆ ప్రాంతంలోకి చొరబడుతున్నారని చురకలంటించింది. సామన్యులను విచారణ పేరుతో ఇంటెలిజెన్స్ సంస్థలు బలవంతంగా నిర్బంధించడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. మరోవైపు పాక్ న్యాయవాది వ్యాఖ్యలతో భారత్‌కు మరింత బలం చేకూరినట్లయింది. 'పీవోకే' భారత్‌లో అంతర్భాగమని, అది 1947 నుంచి పాక్ ఆక్రమణలో ఉందని భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నారు. పీవోకే ఎప్పటికీ భారత్‌తోనే ఉంటుందని, అది భారత్‌లోనే ఉంటుందని వివిధ సందర్భాల్లో ఆయన నొక్కి చెప్పారు.

# మళ్లీ మోడీనే..



- ఎన్డీయేకు విజయావకాశాలు!
- తేల్చి చెప్పిన ఎగ్జిట్ పోల్స్ 300లకు పైగా స్థానాల్లో కాషాయ పార్టీదే గెలుపు

న్యూఢిల్లీ ... సార్వత్రిక సమరంలో తుది దశ పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఎన్డీయే కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని మెజారిటీ సర్వే సంస్థలు పేర్కొన్నాయి. రిపబ్లిక్-పీమార్క్, ఇండియా న్యూస్-డీ డైనమిక్స్, రిపబ్లిక్ భారత్-మ్యాట్రిజ్ చేసిన సర్వేలు 300లకు పైగా స్థానాల్లో కాషాయ పార్టీదే గెలుపు అని చెబుతున్నాయి. సుదీర్ఘంగా ఏడు దశల్లో సాగిన సార్వత్రిక ఎన్నికల సమరం తుది పోలింగ్ కూడా ముగిసింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ మళ్లీ ఎన్డీయేనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఊహిస్తున్నాయి. వరుసగా మూడోసారి మోదీ ప్రధాని పదవిని అధిరోహిస్తారని చెబుతున్నాయి. రిపబ్లిక్-పీ మార్క్, ఇండియా న్యూస్- డీ డైనమిక్స్, రిపబ్లిక్ భారత్ మొదలైన సర్వే సంస్థలు ఎన్డీయే కూటమి 350కి పైగా స్థానాలు సంపాదిస్తుందని ప్రకటించాయి. రిపబ్లిక్ భారత్-పి మార్క్ అంచనా ప్రకారం ఎన్డీయే 359 సీట్లు, ఇండియా కూటమి 154, ఇతరులు 30 సీట్లు గెలుచుకుంటారు.

రిపబ్లిక్-మాట్రైజ్ ప్రకారం.. ఎన్డీయే 353-368 సీట్లు, ఇండియా కూటమి 118, ఇతరులు 43-48 సీట్లు గెలుచుకుంటారు. ఇండియా న్యూస్-డి-డైనమిక్స్ అంచనా ప్రకారం.. ఎన్డీయే 371 సీట్లు, ఇండియా కూటమి 125 సీట్లు, ఇతరులు 47 సీట్లు గెలుచుకుంటారు.అలాగే జన్కీ బాత్ సర్వే కూడా ఎన్డీయేకే ఓటు వేసింది. ఆ సర్వే ప్రకారం.. ఎన్డీయే 362-392 సీట్లు, ఇండియా కూటమి 141-161 సీట్లు, ఇతరులు 10-20 సీట్లు గెలుచుకుంటారు. ఎన్డీటీవీ పోల్స్ ఆఫ్ పోల్స్ ప్రకారం ఎన్డీయే 365 సీట్లు, ఇండియా కూటమి 142 సీట్లు, ఇతరులు 36 సీట్లు గెలుచుకుంటార


న్యూఢిల్లీ ... సార్వత్రిక సమరంలో తుది దశ పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఎన్డీయే కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని మెజారిటీ సర్వే సంస్థలు పేర్కొన్నాయి. రిపబ్లిక్-పీమార్క్, ఇండియా న్యూస్-డీ డైనమిక్స్, రిపబ్లిక్ భారత్-మ్యాట్రిజ్ చేసిన సర్వేలు 300లకు పైగా స్థానాల్లో కాషాయ పార్టీదే గెలుపు అని చెబుతున్నాయి. సుదీర్ఘంగా ఏడు దశల్లో సాగిన సార్వత్రిక ఎన్నికల సమరం తుది పోలింగ్ కూడా ముగిసింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ మళ్లీ ఎన్డీయేనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఊహిస్తున్నాయి. వరుసగా మూడోసారి మోదీ ప్రధాని పదవిని అధిరోహిస్తారని చెబుతున్నాయి.

రిపబ్లిక్-పీ మార్క్, ఇండియా న్యూస్- డీ డైనమిక్స్, రిపబ్లిక్ భారత్ మొదలైన సర్వే సంస్థలు ఎన్డీయే కూటమి 350కి పైగా స్థానాలు సంపాదిస్తుందని ప్రకటించాయి.రిపబ్లిక్ భారత్-పి మార్క్ అంచనా ప్రకారం ఎన్డీయే 359 సీట్లు, ఇండియా కూటమి 154, ఇతరులు 30 సీట్లు గెలుచుకుంటారు. రిపబ్లిక్-మాట్రైజ్ ప్రకారం.. ఎన్డీయే 353-368 సీట్లు, ఇండియా కూటమి 118, ఇతరులు 43-48 సీట్లు గెలుచుకుంటారు. ఇండియా న్యూస్-డి-డైనమిక్స్ అంచనా ప్రకారం.. ఎన్డీయే 371 సీట్లు, ఇండియా కూటమి 125 సీట్లు, ఇతరులు 47 సీట్లు గెలుచుకుంటారు.అలాగే జన్కీ బాత్ సర్వే కూడా ఎన్డీయేకే ఓటు వేసింది. ఆ సర్వే ప్రకారం.. ఎన్డీయే 362-392 సీట్లు, ఇండియా కూటమి 141-161 సీట్లు, ఇతరులు 10-20 సీట్లు గెలుచుకుంటారు. ఎన్డీటీవీ పోల్స్ ఆఫ్ పోల్స్ ప్రకారం ఎన్డీయే 365 సీట్లు, ఇండియా కూటమి 142 సీట్లు, ఇతరులు 36 సీట్లు గెలుచుకుంటారు


# ముగిసిన లోక్‌సభఎన్నికల ఘట్టం

## ఏడోవిడత పోలింగ్‌తో ఎన్నికల ప్రక్రియ పూర్తి

## అందరిఎదురు చూపులు జూన్4 కోసమే

న్యూఢిల్లీ : లోక్సభ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. మొత్తం 7 విడతల పోలింగ్ ఇవాల్టితో (జూన్ 1) పూర్తైంది. చివరి విడతలో 7 రాష్ట్రాలు ఓ కేంద్ర పాలిత ప్రాంతంలోని 57 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. ఈ విడతలోనే ప్రధాని నరేంద్ర మోదీ వారణాసి నుంచి బరిలో ఉన్నారు. ఆయనతో పాటు మరి కొందరు ప్రముఖులూ ఇదే విడతలో రేసులో ఉన్నారు.ఏడో విడతలో సాయంత్రం 5 గంటల నాటికి మొత్తం 58.3% పోలింగ్ నమోదైనట్టు ఈసీ అధికారికంగా వెల్లడించింది. ఏప్రిల్ 19వ తేదీన మొదటి విడత పోలింగ్ మొదలైంది. సుదీర్ఘంగా దాదాపు 44 రోజుల పాటు ఈ ప్రక్రియ కొనసాగింది. మధ్యలో పబ్లిక్ హాలిడేస్ రావడం, పరీక్షలు ఉండడం, పండుగలు రావడం లాంటి కారణంతో ఇలా షెడ్యూల్ని పొడిగించాల్సి వచ్చిందని ఈసీ ప్రకటించింది.ఏడు విడతలు కూడా ప్రశాంతంగానే జరిగాయి. బెంగాల్లో మాత్రం అక్కడక్కడా ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల ప్రక్రియ ముగిసిన క్రమంలో అందరూ జూన్ 4వ తేదీన వెలువడే ఫలితాల గురించి ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు ముగియగానే అంతా ఎగ్జిట్ పోల్స్ పై ఫోకస్ చేస్తారు. పలు ప్రముఖ మీడియా సంస్థలు, సర్వే సంస్థలు ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ను ఈసీ నిబంధనల ప్రకారం శనివారం సాయంత్రం 6.30 గంటల తరువాత విడుదల చేశాయి.

### తెలంగాణ ఎన్నికల్లో పోటాపోటీగా

# కాంగ్రెస్, బీజేపీ - బీఆర్ఎస్ గల్లంతు

తెలంగాణ లోక్సభ ఫలితాల్లో కాంగ్రెస్, భాజపా మధ్య తీవ్రమైన పోటీ ఉన్నట్లుగా సర్వేలు చెబుతున్నాయి. రాష్ట్రంలోని 17 లోక్సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 6-9 స్థానాల్లో విజయ దుందుభి మోగించబోతోందని మెజారిటీ సర్వే సంస్థలు అంచనా వేశాయి. మరోవైపు భాజపా కూడా ఇదే స్థాయిలో స్థానాలు సాధిస్తుందని అంచనా వేస్తున్నాయి భారాస 0-1 సీట్లకు పడిపోనుందని జోస్యం చెప్పాయి. ఆరా, ఇండియా టీవీ, పీపుల్స్ పల్స్, ఏబీపీ-సీ ఓటర్, ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ కాంగ్రెస్, భాజపా మధ్య నువ్వానేనా అని పోటీ ఉన్నట్లు తేల్చాయి. జన్కీబాత్ మాత్రం భాజపాకు అత్యధిక స్థానాలు వస్తాయని పేర్కొంది. ఎంఐఎం పార్టీకి హైదరాబాద్ స్థానం మళ్లీ దక్కుతుందని అన్ని సర్వేలు చెప్పడం గమనార్హం.2019 ఎన్నికల్లో మొత్తం 17 స్థానాలకు గాను భారాస 9 ఎంపీ స్థానాల్లో గెలుపొందింది. భాజపా 4, కాంగ్రెస్ 3 స్థానాల్లో విజయం సాధించాయి. గత నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో మెజారిటీ ఎంపీ స్థానాలు తామే సాధిస్తామని కాంగ్రెస్ మొదటి నుంచీ ధీమాతో ఉంది. అయితే భాజపా అనూహ్యంగా పుంజుకున్నట్లు తెలుస్తోంది. గతంలో వచ్చిన స్థానాల కన్నా ఈసారి ఏమాత్రం తగ్గవని భారాస భావించింది. అయితే, మెజారిటీ సర్వే సంస్థలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపాయి

# ఎగ్జిట్ పోల్స్‌పై చర్చల్లో పాల్గొంటాం

ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల పై వెలువడనున్న ఎగ్జిట్ పోల్స్ పై టీవీ ఛానళ్ల చర్చల్లో పాల్గొనాలని 'ఇండియా' కూటమి కి చెందిన పార్టీలు నిర్ణయించాయి. కాంగ్రెస్ మీడియా విభాగం ఛైర్పర్సన్ పవన్ ఖేడా ఈ విషయాన్ని ప్రకటించారు. ఊహాగానాలకు, టీఆర్పీ పెంచే ప్రయత్నాలకు తాము ఆస్కారం ఇవ్వదలచుకోలేదని చెబుతూ.. ఈ చర్చల్లో పాల్గొనబోమని ఖేడా శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. శనివారం హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన 'ఇండియా కూటమి' సీనియర్ నేతలు తాజా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

**ఓటరు నాఊత్తై ఎవరేం చెబుతాఅో!**

జూన్ 4న ఓట్ల లెక్కింపు వేళ అనుసరించాల్సిన వ్యూహాలు, కౌంటింగ్ సన్నాహాలు, భవిష్యత్తు కార్యాచరణపైనా ఈ సందర్భంగా చర్చించినట్లు తెలుస్తోంది. "ఓట్ల లెక్కింపు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు 'ఇండియా' కూటమి నేతలంతా అనధికారికంగా



సమావేశమయ్యాం. పోరు ఇంకా ముగియలేదు. ఫారం 17సీ, ఈవీఎంల విషయంలో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. శక్తివంచన లేకుండా మేమంతా లోక్సభ ఎన్నికల్లో పోరాడాం. ప్రజలు మాకు మద్దతు ఇచ్చారని భావిస్తున్నాం. సానుకూల ఫలితాలు వస్తాయన్న విశ్వాసంతో ఉన్నాం" అని ఖర్గే ట్వీట్ చేశారు. ఈ ఎన్నికల్లో తమ కూటమికి 295కుపైగా సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**భేటీకి హాజరైన నేతలు..**

మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, శరద్ పవార్, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్, అనిల్ దేశాయ్, సీతారామ్ ఏచూరీ, అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్, సంజయ్ సింగ్, రాఘవ్ చడా, కల్పనా సోరెన్, చంపయి సోరెన్, టీఆర్ బాలు, ఫారుక్ అబ్దుల్లా, డి.రాజా, ముకేశ్ సహానీ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో చివరి దశ పోలింగ్ నేపథ్యంలో సమావేశానికి హాజరుకాలేనని టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇప్పటికే సమాచారం అందించారు. వ్యక్తిగత కారణాలతో పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ హాజరుకాలేదు

# కాకతీయులు చంపిన సమ్మక్క సారక్కలవైపే

- అమరవీరులంటే కేసీఆర్ కు గౌరవం లేదు
- 2015 లోనే అమరవీరుల స్తూపం నిర్మించాలని నేనే డిమాండ్ చేశాను
- తెలంగాణ సెక్రటేరియట్ లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం
- 9 నుంచి 12 ఎంపీ సీట్లు గెలుస్తాం
- మీడియాతో చిట్ చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాకతీయులను చంపిన సమ్మక్క సారక్కలవైపే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజముద్ర నుంచి కాకతీయులు కళాతోరణం తొలగిస్తున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాకతీయుల కాలంలో ప్రతాపరుద్రుడితో పోరాడిన వీరవనితలు మేడారంలో కుంకుమ భరిణెలుగా మారిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్పై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పాకిస్థాన్లా ఒక రోజు ముందే సంబురాలు నిర్వహించారన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం పై కేసీఆర్ కు గౌరవం లేదని, అమరవీరులు అంటే కేసీఆర్కు



ద్వేషమని అన్నారు. సెక్రటేరియట్ లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు సీఎం. 2015లో అమరవీరుల స్థూపం కట్టాలని తానే మొదట డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నయీం కేసుపై చర్చ మొదలు కాలేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక లిక్కర్ బ్రాండ్లకు సంబంధించి 1508 కొత్త వాటికి పర్మిషన్ ఇచ్చాడి సీఎం తెలిపారు. తమ ప్రభుత్వం మొదటి లక్ష్యం డ్రగ్స్ ఏరివేత అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు బీఆర్ఎస్తో పాటు బీజేపీ నేతలకు ప్రత్యేక ఆహ్వానం పంపినట్లు సీఎం తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటేనని కేసీఆర్ను కాపాడటం కోసమే కిషన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ విషయంపై సీబీఐ విచారణ అడుతున్నారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇక తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని.. కేవలం ఇంటరప్షన్ మాత్రమే ఉందన్నారు సీఎం. అవసరమైతే లాగ్ బుక్లను చూసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని.. ప్రతిపక్షాలు ఇందుకు సిద్ధంగా ఉన్నాయా అని ప్రశ్నించారు. తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో 9 నుంచి12 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ఎమ్మెల్సీలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానాన్ని గెలుచుకోనున్నట్లు తెలిపారు. అనుకున్న ఫలితాలు రాకపోతే రెండు గంటలు ఎక్కువ పని చేస్తానన్నారు సీఎం. ఇక టీపీసీసీ పదవి గురించి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తన పదవీ కాలం ముగుస్తుందని, ప్రముఖ నాయకుడే కొత్త పీసీసీగా వస్తాడని స్పష్టం చేశారు.

## ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు: మంత్రి జూపల్లి

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎక్సైజ్, పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలుపెరుగని పోరాటాలు, బలిదానాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను మంత్రి గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాల్ని స్మరించుకునే ఆవిర్భావ దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యం ఉందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి ఈ సందర్భంగా నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ సమానంగా అందినప్పుడే అమరులకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు, సకల జనులకు, ప్రత్యేక రాష్ట్ర అకాంక్షను గౌరవించి మద్దతు తెలిపిన ప్రతీ ఒక్కరికీ, తెలంగాణ కలను సాకారం చేసిన సోనియా గాంధీ కి ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తోందని అన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న మహనీయుల ఆశయ సాధనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్ననలను పొందుతున్నదని వివరించారు. యావత్ తెలంగాణ సమాజం మనోభావాలకు అనుగుణంగా, ప్రజా సంఘాలు, పౌర సంస్థలు, ఉద్యోగ సంఘాలతో సంప్రదిస్తూ... వారి అభిప్రాయాలను గౌరవిస్తూ... ప్రజాస్వామిక పాలనను అందిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ఒరవడిని సృష్టించిందని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు.



# కేసీఆర్‌కు రేవంత్ ఆహ్వానం

### నేడు జరిగే అవతరణ వేడుకలకు తప్పకుండా రావాలని ఆహ్వానం





తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ సాధనలో కీలక పాత్రం పోషించిన బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్కు ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందింది. జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ వేడుకులకు రావాలంటూ.. సీఎం రేవంత్ రెడ్డి తరవున సర్కారు ప్రతినిధులు కేసీఆర్కు ఆహ్వాన పత్రికను అందిం చారు. హైదరాబాద్లోనంది నగర్లో ఉన్న కేసీఆర్ నివాసానికి వెళ్లిన ప్రభుత్వం తరవు ప్రతినిధులు వేణుగోపాల్, అర్విందర్ సింగ్ మాజీ సీఎం కేసీఆర్ను ఆహ్వానించారు. పత్రికను అందించి.. సీఎం తరవున సందేశాన్ని వినిపించారు. జూన్ 2న జరిగే అవతరణ వేడుకలకు తప్పకుండా రావాలని కోరారు. అనంతరం వేణుగోపాల్, అర్విందర్ సింగ్ లు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తాము కేసీఆర్ ఇంటికి వచ్చినట్టు తెలిపారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించుకున్న నేపథ్యం లో ఆయనను ముఖ్య అతిధిగా ఆహ్వానించినట్టు చెప్పారు. దీనికి కేసీఆర్ కూడా సానుకూలంగా స్పందించారని వేణుగోపాల్, అర్విందర్ సింగ్ తెలిపారు. ఇక, కేసీఆర్కు ఇచ్చిన ఇన్విటేషన్లో ఆయనను ప్రధానప్రతిపక్ష నాయకుడిగా పేర్కొన్నారు. అదేసమయంలో 'ఉద్యమ భాగస్వామి' పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆహ్వానించారు సరే.. మరి కేసీఆర్ వెళ్తారా? అంటే డౌటే. ఎందుకంటే.. ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి పాల్గొన్న ఏ కార్యక్రమంలోనూ కేసీఆర్ పాల్గొనలేదు. రేవంత్ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించినప్పుడు కూడా వెళ్లలేదు. అదేవిధంగా అసెంబ్లీ జరిగినప్పుడు కూడా.. ఆయన తుంటి మార్పిడి ఆపరేషన్ చేయించుకున్న కారణంతో వెళ్లలేదు. కానీ, ఉద్దేశ పూర్వకంగానే కేసీఆర్ అసెంబ్లీకి దుమ్మా కొట్టారని కాంగ్రెస్ నేతలు దుయ్యబట్టిన విషయం తెలిసిందే. ఎక్కడో ఉన్న నల్లగొండకు వెళ్లి ప్రాజెక్టులపై యుద్ధం ప్రకటించారని.. పక్కనే ఉన్న అసెంబ్లీకి మాత్రం రాలేరా? అని వారు ప్రశ్నించారు. అంటే.. రేవంత్ ఉన్నారనే కారణంగానే కేసీఆర్ అసెంబ్లీకి డుమ్మా కొట్టారని అప్పట్లో చర్చకు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూడా కేసీఆర్ హాజరు కాబోరని ఎక్కువ మంది చెబుతున్నారు. ఇదిలావుంటే.. మరోవైపు బీఆర్ ఎస్ పార్టీ తరవున రాష్ట్ర వ్యాప్తంగా అవతరణ దినోత్సవాలకు ఆ పార్టీ చీఫ్ గా కేసీఆర్ ఇప్పటికే పిలువునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఈ కార్యక్రమాలకే హాజరయ్యే అవకాశం మెండుగా కనిపిస్తోంది.

# సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు

- రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు దూరం
- అనారోగ్య కారణాలతో టూర్ రద్దు చేసుకున్న యూపీఏ చైర్ పర్సన్
- ప్రత్యేక అతిథిగా ఆహ్వానించిన తెలంగాణ ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు కాంగ్రెస్ మాజీ చీఫ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ హాజరు కావడంలేదు. అనారోగ్య కారణాలతో తెలంగాణ టూర్ ను సోనియా రద్దు చేసుకున్నారు. ఈ వేడుకలకు ప్రత్యేక అతిథిగా హాజరు కావాలంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి సోనియా గాంధీని ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానాన్ని మన్నించిన సోనియా గాంధీ.. వేడుకలకు హాజరవుతారని మాటిచ్చారు. షెడ్యూల్ ప్రకారం ఆదివారం ఉదయం సోనియా గాంధీ హైదరాబాద్ చేరుకోవాల్సి ఉంది. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న సోనియా ఈ టూర్ విషయంలో తన వ్యక్తిగత వైద్యుడి సలహా కోరారు. సోనియా ఆరోగ్యం దృష్ట్యా ఈ ప్రయాణం మానుకుంటేనే మేలని వైద్యుడు చెప్పడంతో తెలంగాణ టూర్ ను ఆమె రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. అనారోగ్య కారణాలతో రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియా హాజరు కావడంలేదని ఏఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది.

# ఓట్ల కౌంటింగ్‌కు పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లు




తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణలో 4వ విడత లోక్సభ ఎన్నికలు మే 13న జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ ఓట్లను జూన్ 4వ తేదీన లెక్కించనున్నారు. కౌంటింగ్ కోసం పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు సీఈఓ వికాస్రాజ్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా34 ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చేవెళ్ల, మల్కాజ్గిరిలో పోస్టల్ బ్యాలెట్ ఈ కేంద్రాలు ఉన్నాయన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఓట్ల లెక్కింపు హాల్ వద్ద 100 మీటర్ల వరకు ఎవరినీ అనుమతించేది లేదని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం లోపలికి మొబైల్, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 12 కేంద్రా బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ హాల్ మొత్తం సీసీటీవీ మానిటరింగ్ ఉంటుందన్నారు.

స్ట్రాంగ్ రూం నుంచి కౌంటింగ్ హాల్ వరకు సీసీటీవీలో మానిటరింగ్ చేస్తామన్నారు. 2లక్షల 80వేల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయని చెప్పారు. 276 టేబుళ్లు పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో టేబుల్ వద్ద ఈసీఐ మైక్రో అబ్జర్వర్లు ఉంటారని చెప్పారు. అత్యధికంగా 24 రౌండ్లు.. చొప్పదండి, యాకుత్పుర, దేవరకొండలో ఇవి ఉన్నాయని చెప్పారు. అత్యల్పంగా 13 రౌండ్లు.. ఆర్మూర్, భద్రాచలం, అశ్వరావుపేటలో ఉన్నాయన్నారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు పోలింగ్ ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కౌంటింగ్ పూర్తి అయ్యాక ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్లో 5 పోలింగ్ కేంద్రాల్లో వీవీప్యాట్ల లెక్కింపు ఉంటుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కౌంటింగ్కు 10వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారని.. మరో 50 శాతం అడిషనల్గా అందుబాటులో ఉంటారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 49 మంది అబ్జర్వర్లు నియమించినట్లు తెలిపారు. ఈరోజు సాయంత్రం 5 గంటల వరకు కౌంటింగ్ ఏజెంట్ల లిస్టు రాజకీయ పార్టీలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 2440 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని.. ప్రతీ టేబుల్ వద్ద అధికారులు పరిశీలిస్తారని అన్నారు.

ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని.. పోస్టల్ బ్యాలెట్ ఉన్న చోట 8.30 నిమిషాలకు కౌంటింగ్ మొదలు అవుతుందని అన్నారు. ప్రతీ రౌండ్కు సిబ్బందితో పాటు అబ్జర్వర్లు కూడా ఈవీఎం కౌంటింగ్ చేస్తారన్నారు. కౌంటింగ్ పూర్తి అయ్యాక ఈవీఎంలను స్టోరేజ్ రూమ్లలో పెడతామని.. భారీ బందోబస్తు ఉంటుందని సీఈఓ వికాస్రాజ్ పేర్కొన్నారు.

# పదేళ్లుగా ఒక్క ఆహ్వానం రాలే

- మేము మాజీ సీఎంకు పంపాము
- మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః మాకు గత పదేళ్లలో ఒక్క ఆహ్వాన పత్రిక రాలేదు.. కానీ.. మాజీ ముఖ్యమంత్రిని కూడా మేము ఆహ్వానం పంపామమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మార్పు కోరుకున్నారని తెలిపారు. తెలంగాణకు ఒక గీతం ఉండాలని.. నాడు ఉద్యమానిక.. రాష్ట్ర గీతం ఆవిష్కరిస్తామన్నారు. రాజకీయంగా విమర్శలకు వేదిక కాదు. అన్ని రాజకీయ పార్టీలు వేడుకలు జరుపుకోవాలన్నారు. తెలంగాణ అమరులను ప్రధాని నరేంద్ర మోడీ అవమానించారన్నారు. తల్లి చనిపోయింది.. బిడ్డను తెచ్చుకున్నారన్నారు. సుష్మస్వరాజ్ సేవలు మేము మార్చుపోమన్నారు. ఆత్మగౌరవం కోసంమే తెలంగాణ ఉద్యమం అన్నారు. మాజీ ముఖ్యమంత్రిని కూడా మేము ఆహ్వానం పంపామన్నారు. మాకు గత పదేళ్లలో ఒక్క ఆహ్వాన పత్రిక రాలేదన్నారు. సోనియా తెలంగాణ ఇచ్చిన ప్రదాత. సోనియా వస్తారనే నమ్మకం ఉందన్నారు. చిహ్నం పై గతంలో ఎవరి అభిప్రాయాలను తీసుకోలేదన్నారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. నిరసన చెప్పు కోవచ్చన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే కేసు నమోదు అయ్యిందన్నారు. ప్రభుత్వం కూలి పోతుందని బీజేపీ, బీఆర్ఎస్ పదే పదే శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు గవర్నర్‌కు ఆహ్వానం

### రాజ్‌భవన్‌కు వెళ్లి ఆహ్వానించిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం మల్లు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్నది. ఆదివారం ఉదయం నుంచి రాత్ర వరకు దశాబ్ది వేడుకలు కొనసాగనున్నాయి. దీనికోసం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్తోపాటు ట్యాంక్బండ్పై ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా గవర్నర్ రాధాకృష్ణన్ను ప్రభుత్వం ఆహ్వానించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి రాజ్భవన్ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి వేడుకలకు గవర్నర్ను ఆహ్వానించారు. తెలంగాణ దశాబ్ది వేడుకలను ప్రభుత్వం రెండు పూటలా నిర్వహించనుంది. జూన్ 2న ఉదయం 9.30 గంటలకు గన్ పార్క్ లో అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించనున్నారు. 10 గంటలకు పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫోటో సెషన్ అనంతరం కార్యక్రమం ముగుస్తుంది. జూన్ 2న సాయంత్రం ట్యాంక్ బండ్పై తెలంగాణ దశాబ్ది వేడుకలు ప్రారంభమవుతాయి. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు.

సాయంత్రం 6.30 గంటలకు ముఖ్యమంత్రి ట్యాంక్ బండ్కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శిస్తారు. తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వహిస్తారు. దాదావు 700 మంది కళాకారులు ఇందులో పాల్గొంటారు. అనంతరం ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి. స్టేజ్ షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్బండ్పై ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జయ జయహే తెలంగాణ ఫుల్ వర్షన్ (13.30 నిమిషాల) గీతాన్ని విడుదల చేస్తారు. ఇదే వేదికపై తెలంగాణ కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణికి సన్మానం చేస్తారు. రాత్ర 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్ సాగరం మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా ఫైర్ వర్క్స్తో వేడుకలను ముగిస్తారు.

# పాలేరుకు సీసీ రోడ్డు ఇచ్చే బాధ్యత నాదే



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటి ముందు ఎన్ని కోట్లు ఖర్చైనా సీసీ రోడ్డు ఇచ్చే బాధ్యత నాదే అని రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో రెండు నెలల్లో హై టెన్షన్ వైర్లని తొలగిస్తానని తెలిపారు. కొత్త రేషన్ కార్డు కొత్త పెన్షన్ లేదు రాబోయే కొద్ది రోజుల్లో మీ పేదోడి ప్రభుత్వం కార్డుతో పాటు పెన్షన్ కూడా ఇవ్వడం జరుగుద్దని మీకు తెలియజేస్తున్నా అన్నారు. ఆరోగ్య విషయంలో చదువుల విషయంలో ఎంత ఇబ్బంది వచ్చినా ఈ ప్రభుత్వం పెద్దపేట రెండిటికీ ఏసింది అని కూడా మీకు చెప్తున్నా అన్నారు.

పేదోళ్లకు ఇళ్ల స్థలం యిచే బాధ్యత నాది అని తెలుపుతన్న అన్నారు. అతి కొద్ది రోజుల్లో పాలేరు నియోజకవర్గా పేద ప్రజల కోసం కార్పొరేట్ హాస్పిటల్ కట్టిస్తా అన్నారు. ఎలక్షన్ కోడ్ అయిపోగానే కబ్జా కి గురైన ప్రతి ప్లాటిని వెలికి తీస్తా అన్నారు. నా వాళ్లు మీ వాళ్ళు అనే తేడా లేకుండా నాకోసం పనిచేసిన నాయకులైన ఎవరిని ఉపేక్షించేది లేదు ప్రతి స్థలాన్ని వెలికి తీసే బాధ్యత నాదన్నారు. పాలేరు నియోజకవర్గం లో ప్రతి ఇంటి ముందు ఎన్ని కోట్లు ఖర్చైనా సీసీ రోడ్డు ఇచ్చే బాధ్యత నాదే అన్నారు. గ్రామాల్లో రోడ్లు వెడల్పు చేయాలంటున్నారు రోడ్డుకి ఇరు ప్రక్కల ఉన్న ప్రజలు సహకరిస్తే ఎంత ఖర్చైనా రోడ్లు వెడల్పు చేస్తానని తెలిపారు.

## 17 స్థానాలు.. 1855 టేబుళ్లు

# రాష్ట్రంలో మొత్తం 34 చోట్ల లెక్కింపు

- 4వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణలో లోక్సభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని 17 లోక్సభ నియోజకవర్గాలకు మే 13వ తేదీన పోలింగ్ జరిగింది. ఈ నెల 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. మొత్తం 119 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో లెక్కింపునకు 1,855 టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నారు. అత్యధికంగా మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 24 రౌండ్లలో, అత్యల్పంగా మూడుచోట్ల 13 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తికానున్నది. రాష్ట్రంలో మొత్తం 34 చోట్ల లెక్కింపు జరుగుతుంది. 4వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. సుమారు 2.18 లక్షల వరకు పోస్టల్ బ్యాలెట్లు ఓట్లు ఉన్నాయి. వీటి లెక్కింపు కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక హాల్ చొప్పున కేటాయించారు. చేవెళ్ల, మల్కాజిగిరి లోక్ సభ స్థానాలలో రెండేసి హాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో టేబుల్పై 500 పోస్టల్ బ్యాలెట్లు మించకుండా ఉండేలా ప్రణాళికను సిద్ధంచేశారు. చొప్పదండి, దేవరకొండ, యాకుత్పుర స్థానాల్లో 24 రౌండ్లలో ఓట్ల లెక్కింపు ఉంటుంది. సిర్పూర్, ఆసిఫాబాద్, స్టేషన్ ఘన్పూర్, ముథోల్, మానకొండూరు, ఆందోలు, జహీరాబాద్, గజ్వేల్, కార్వాన్, నకిరేకల్, శేరిలింగంపల్లి, ఆలేరు సెగ్మెంట్లలో 23 రౌండ్లలో లెక్కింపు పూర్తవుతుంది. ఆర్మూర్, భద్రాచలం, అశ్వారావుపేటల్లో 13 రౌండ్లు మాత్రమే ఉంటాయి. ప్రతి రౌండ్ ఓట్ల లెక్కింపు పూర్తయిన తరవాత మూడు దశల్లో పరిశీలన ఉంటుంది. కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఓట్ల లెక్కింపు పరిశీలకుడి ఆమోదం తరవాత ఆ రౌండ్లో ఏయే పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయన్నది ప్రకటిస్తారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యాక ఆ నియోజకవర్గంలోని వీవీప్యాట్ల నుంచి ర్యాండమ్గా ఐదింటిని ఎంపిక చేసి అందులోని ఓట్లను లెక్కించి ఆ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన టేబుళ్లలోని ఓట్ల లెక్కలతో సరిచూస్తారు. అన్నీ సక్రమంగా ఉన్నాయని గుర్తించిన మీదటే ఓట్ల లెక్కింపును అనుసరించి పరిశీలకుడు ఫలితాన్ని ప్రకటిస్తారు.

## 12 సీట్ల వరకు గెలుస్తాం: మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఇవాళ రాత్రి ఎగ్జిట్ పోల్స్ రాబోతున్నాయని... కాంగ్రెస్ పార్టీ 9 నుంచి 12 లోక్ సభ స్థానాల్లో విజయం సాధిస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఈ నెల 4వ తేదీన ఫలితాలు వచ్చాక బీఆర్ఎస్ అనే పార్టీయే ఉండదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర దశాబ్ది అవతరణ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. తమ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీపై అనుచిత విమర్శలు చేసిన కేసీఆర్కు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.

# గొర్రెల పథకం స్కాంలో సీఈవో అరెస్టు

### మాజీ మంత్రి తలసానికి ఇబ్బందులు తప్పవా?



తెలంగాణ బ్యూరో(ప్రతినిదిః ఒక అవినీతి ఉదంతం వెలుగు చూసిన తర్వాత.. సీన్లోకి వచ్చే అధికారులను అడ్డుకునే ధైర్యం ఎవరూ చేయరు. ఒకవేళ.. వారు ఏసీబీ.. సీబీఐ.. లాంటి విచారణ సంస్థలకు చెందిన వారైతే.. మరింత జాగ్రత్తగా ఉంటారు. అందుకు భిన్నంగా తాజాగా వెలుగు చూసిన గొర్రెల పథకం కుంభకోణంలో చోటు చేసుకున్న కుంభకోణం షాకింగ్ గా మారింది. ఎందుకంటే.. ఈ స్కాం దాదావు రూ.700 కోట్లు ఉంటుందని చెబుతున్నారు. ఈ పథకం మీద వచ్చిన ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు నిర్వహించగా.. భారీ ఎత్తున అవకతవకలు చోటు చేసుకున్నట్లుగా చెబుతున్నారు. గొర్రెల పథకంపై ఫోకస్ చేసిన ఏసీబీ దర్యాప్తు నివేదిక ప్రకారం దాదావు రూ.700 కోట్ల ఉండటం.. దీనికి పశుగణాభివృద్ధి సంస్థ సీఈవో రాంచందర్ నాయక్.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ గుండమరాజు కల్యాణ్ కుమార్ లను తాజాగా ఏసీబీ అరెస్టు చేసింది. ఈ ఇద్దరినీ విచారించిన అనంతరం భారీ మొత్తంలో కుంభకోణం జరిగిందని తేల్చారు. దీంతో.. శుక్రవారం వారిని అరెస్టు చేశారు. అయితే.. ఈ అరెస్టు వేళ అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఏసీబీ అధికారులకే షాకిచ్చేలా కొందరు అడ్డుకున్నారు. నిధుల దుర్వినియోగం మీద రాంచందర్ పాత్ర ఉందన్నవిషయాన్ని గుర్తించిన ఏసీబీ.. ఆయన్ను అరరెస్టు చేసేందుకు మాసబ్ ట్యాంక్ లోని ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడకు వెళ్లిన ఏసీబీ అధికారులు రాంచందర్ ను కలిసి.. విచారణ కోసం తమ వెంట రావాలని కోరారు.

ఏసీబీ అధికారుల వెంట వచ్చేందుకు ససేమిరా అన్నారు. సాధారణంగా ఇలాంటి పరిస్థితి చాలా తక్కువసార్లు మాత్రమే చోటు చేసుకుంటుంది. దీంతో.. ఏసీబీ అధికారులు తమ తీరును మార్చి.. తమ వెంట రావాలంటూ కాస్తంత కఠినంగా చెప్పాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆయన మొండికేయటంతో ఆయన్ను బలవంతంగా అదుపులోకి తీసుకోవాల్సిన పరిస్థితి.

ఈ సందర్భంగా కొందరు ఆయన్ను అదుపులోకి తీసుకోవటాన్ని తప్పుపడుతూ.. ఏసీబీ అధికారులకు అడ్డు తగిలే ప్రయత్నం చేశారు. దీంతో.. వారు తీవ్రంగా రియాక్టు అవుతూ.. హెచ్చరికలు జారీ చేయటంతో కాస్తంత వెనక్కి తగ్గారు. అనంతరం రాంచందర్ ను అరెస్టు చేశారు. ఇటీవల కాలంలో ఇలాంటి పరిస్థితి ఎదురు కాలేదన్న వాదన వినిపిస్తోంది. తాజా అరెస్టు నేపథ్యంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఇబ్బందికర పరిస్థితి ఎదురవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

### కెసిఆర్ రాకీయాల ప్రయోజనాల కోసమే ఫోన్ ట్యాపింగ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోకి సీబీఐ అనుమతిని నిషేధిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని, ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ కోరాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రాష్ట్ర దర్యాప్తు సంస్థలు చేపడుతున్న విచారణలో సమగ్రత, చిత్తశుద్ధి లోపించినట్లు కన్పిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తెలంగాణ ప్రతిష్ట మసకబారింది. అధికార పార్టీ సహా ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల ప్రత్యేక హక్కులను మంట కలిపారు. రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులను కూడా కాలరాశారు. భార్యాభర్తలు, కుటుంబ సభ్యులు ఫోన్ లో మాట్లాడుకునే అంశాలను కూడా ఫోన్ ట్యాపింగ్ ద్వారా వినడం ద్వారా వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడ్డారు. ప్రతిపక్షాలను దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వాధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, ఆయన కుమారుడు కేటీఆర్ గారు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించారని విచారణలో వెలుగు చూసినా ఇంతవరకు వారికి కనీసం నోటీసులు ఇవ్వకపోవడాన్ని చూస్తుంటే రాష్ట్ర దర్యాప్తు సంస్థల పనితీరు పలు అనుమానాలకు తావిస్తోంది.

## తెలంగాణ ఏర్పాటులో బిజెపిది ప్రముఖ పాత్ర

- రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి
- డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని బిజెపి జిల్లా, మండల కేంద్రంలలో అన్ని ప్రాంతాలలో జాతీయ జెండాలను ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర్ణయించింది. ఈ కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని కోరుతున్నాం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో భారతీయ జనతా పార్టీ పాత్ర ప్రముఖమైనది. భారతీయ జనతా పార్టీ సహకారంతోనే పార్లమెంటులో బిల్లు పాస్ అయిన విషయం విధితమే. తెలంగాణ ఉద్యమ పోరాటంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ముందున్నారు. అనేక కార్యక్రమాలలో తెలంగాణ ఉద్యమానికి సంఘీభావం తెలియజేసి ఉద్యమంలో ఉధృతంగా భారతీయ జనతా పార్టీ పాల్గొన్నది. గ్రామస్థాయి నాయకుల, కార్యకర్తల నుండి జాతీయ స్థాయి నాయకుల వరకు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సన్మానించడం. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన, ఆత్మ బలిదానాలు చేసుకున్న కుటుంబా లను కలవడం స్మరించుకోవడం తదితర కార్యక్రమాలను నిర్వహించాల్సిందిగా రాష్ట్ర బిజెపి కార్యకర్తలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ కోరుతున్నది.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ లో రేపు ఉదయం 9 గంటలకు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర, నగర నాయకులు పాల్గొంటారు. భార జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జరిగిన విషయాలపై సమీక్ష సమావేశం జరిగింది ఈ సమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్, బిజెపి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ అభయ్ పాటిల్, బిజెపి మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కుమార్ బంగారు శృతి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ
# పదేళ్ల పండగ

■ ఎన్నో బలిదానాలు-మరెన్నో పోరాటాలు

■ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో నెరవేరిన ప్రజల ఆకాంక్షలు







**తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్ల పండుగ జరుగుతుంది. 60 ఏళ్ల కొట్లాట, మూడు తరాల ఉద్యమం, చివరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు. తెలంగాణ రాష్ట్ర పోరాటంలో ఎంతో మంది బలిదానాలు మరెన్నో అవమానాలు అరెస్టులు నిర్బంధాల మధ్య తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేరింది. 2014 జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు పర్యాయాలు టీఆర్ఎస్ అధి కారాన్ని చేపట్టింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రజల కల తామే నెరవేర్చామని పదవ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేసింది. ఇందులో భాగంగా అమరవీరులకు నివాళులు, ఉద్యమ కారులకు సన్మానాలు, పార్టీలకతీతంగా అందరిని ఆహ్వానించి కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా ఆవిర్భావ వేడుకలు జరిపేందుకు నిర్ణయించింది. రాష్ట్ర రాజధాని లోని ప్రధాన కార్యాలయాలకు రంగురంగుల లైట్లు ఏర్పాటుచేసి దీపావళి తలపించే విధంగా వెలుగుల జిగులలతో ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర పదేళ్ల పండగ సందర్భంగా సూర్య ప్రత్యేక కథనం...**

### కమిటీ చైర్మన్‌గా ప్రొఫెసర్ కోదండరాం



తెలంగాణ ఏర్పడి పదేళ్లైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణ ఆవిర్భావ పదేళ్ల వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఉత్సవాల కమిటీ కమిటీ చైర్మన్ గా టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం, సభ్యులుగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అద్దంకి దయాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. ప్రొఫెసర్ కోదండరాం సారథ్యంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను ఉత్సవాలకు ఆహ్వానించారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో బలిదానం చేసుకున్న అమరుల కుటుంబాలను గౌరవిస్తూ తెలంగాణ ఉద్యమకారులకు సముచిత గౌరవం కల్పించేందుకు ప్రభుత్వం రూపకల్పన చేసింది. ప్రధానంగా తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వారిని గౌరవించాలని నిర్ణయం తీసుకుంది.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈసారి ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఘనంగా వేడుకలకు ఏర్పాట్లు చేశారు. జూన్ 2న ఉదయం 9.30కు గన్ పార్క్ లో అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు పెరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పేరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది..ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫోటో సెషన్ అనంతరం కార్యక్రమం ముగుస్తుంది. జూన్ 2 సాయంత్రం ట్యాంక్ బండ్ పై తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రారంభమవుతాయి. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం 6.30కు ముఖ్యమంత్రి ట్యాంక్ బండ్ కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శిస్తారు. అనంతరం తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వహిస్తారు. దాదావు 700 మంది కళాకారులు ఇందులో పాల్గొంటారు.

అనంతరం ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి.స్టేజ్ షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్ బండ్పై ఇటు చివర నుంచి అటు చివరి వారకు భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు. దాదావు 5 వేల మంది ఇందులో పాల్గొంటారు. ఈ ఫ్లాగ్ వాక్ జరుగుతున్నంత సేపు జయ జయహే తెలంగాణ ఫుల్ వర్షన్ (13.30 నిమిషాల) గీతాన్ని విడుదల చేస్తారు. అదే వేదికపై తెలంగాణ కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణికి సన్మానం చేస్తారు. రాత్ర 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్ సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణాసంచా (ఫైర్వర్క్స్) కార్యక్రమంతో వేడుకలను ముగిస్తారు.

### సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో...

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్సులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ కోసం ఉద్యమకారులను సైతం సన్మానించాలని రేవంత్ సర్కారు నిర్ణయించింది. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పరేడ్ మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమం నిర్వహించనున్న పరేడ్ గ్రౌడ్ను సందర్శించిన శాంతికుమారి అధికారులకు పలు సూచనలు చేశారు.





### మూడు రోజుల పాటు ఉత్సవాలు

జూన్ 1వతేదీన గన్‌పార్క్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు.జూన్ 2వతేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో జూన్ 2న దశాబ్ది ముగింపు వేడుకల సభను హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలు, అనాథ శరణాలయాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేయనున్నారు. జూన్ 3 రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు.

### బిఆర్ఎస్ క్యాండిల్ ర్యాలీ

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు మూడు రోజులపాటు వైభవంగా నిర్వహిస్తామని పార్టీ అధినేత కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. ఇందులో భాగంగా తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలతో హైదరాబాద్ గన్పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరజ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తోపాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, జంట నగరాల పార్టీ శ్రేణులతో భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

### జాతీయ జెండాలు ఎగరవేయాలని బిజెపి పిలుపు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని బిజెపి జిల్లా, మండల కేంద్రంలలో అన్ని ప్రాంతాలలో జాతీయ జెండాలను ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర్ణయించింది. ఈ కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని కోరుతున్నాం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో భారతీయ జనతా పార్టీ పాత్ర ప్రముఖమైనది. భారతీయ జనతా పార్టీ సహకారంతోనే పార్లమెంటులో బిల్లు పాస్ అయిన విషయం విధితమే. తెలంగాణ ఉద్యమ పోరాటంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ముందున్నారు. అనేక కార్యక్రమాలలో తెలంగాణ ఉద్యమానికి సంఘీభావం తెలియజేసి ఉద్యమంలో ఉధృతంగా భారతీయ జనతా పార్టీ పాల్గొన్నది.

గ్రామస్థాయి నాయకుల, కార్యకర్తల నుండి జాతీయ స్థాయి నాయకుల వరకు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సన్మానించడం. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన, ఆత్మ బలిదానాలు చేసుకున్న కుటుంబా లను కలవడం స్మరించుకోవడం తదితర కార్యక్రమాలను నిర్వహించాల్సిందిగా రాష్ట్ర బిజెపి కార్యకర్తలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ కోరుతున్నది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ లో రేవు ఉదయం 9 గంటలకు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర, నగర నాయకులు పాల్గొంటారు.

### కేసీఆర్‌కు ప్రభుత్వ ఆహ్వానం


తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అవుతోన్న సందర్భంగా జూన్ 2 న పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే అధికారిక కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆహ్వానం పంపారు. ఇందుకోసం కేసీఆర్ కు స్పెషల్ ఇన్విటేషన్ ను పంపారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోన్న దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనాలని రేవంత్ కోరారు. దీంతో శనివారం నిర్వహించబోయే కార్యక్రమానికి కేసీఆర్ హాజరు అవుతారా అనేది ఇంట్రెస్టింగ్ గా మారింది. రేవంత్ రెడ్డి పేరునే ప్రస్తావించేందుకు ఆసక్తి చూపని కేసీఆర్ ఆయనతో కలిసి వేదిక పంచుకునే అవకాశం లేదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమానికి హాజరు కాకపోతే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోక తప్పదు. ఈ విషయంలో బీఆర్ఎస్ ఎలా వ్యవహరిస్తోంది అన్నది చూడాలి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండులో ఘనంగా కార్యక్రమం చేపడుతుండగా, మరో వైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కూడా తెలంగాణ భవన్లో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పోటాపోటీగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించనున్నాయి. దశాబ్ది ఉత్సవాల శోభతో తెలంగాణ రాష్ట్రం కళకళలాడనుంది.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391618181**

### రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ

రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ నిడివి దాదావు ఖరారైంది. ప్రభుత్వం సూత్రప్రాయంగా 2 నిమిషాల 30 సెకన్ల నిడివికి ఓకే చేసింది. ఇందులో నాలుగు చరణాలు ఉండనున్నట్లు సమాచారం. రాష్ట్ర గీతంపై ముఖ్యమంత్రి రేవంతడ్డి సంగీత దర్శకుడు కీరవాణితో ఆయన స్టూడియోలో భేటి అయ్యారు.ఈ గేయానికి సంబంధించి మూడు వెర్షన్లను కీరవాణి సిద్ధం చేసి సీఎంకు వినిపించారు. వాటిలో 2.30 నిమిషాల నిడివి ఉండే గీతాన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో పాడుకోవడానికి ఖరారు చేసినట్టు సమాచారం. కవి అందెశ్రీ రాసిన మొత్తం గేయాన్ని 13 నిమిషాల నిడివితో రికార్డు చేసినట్లు సమాచారం. 3.30 నిమిషాలపాటు ఉండే మరో వెర్షన్ను కూడా రికార్డు చేసినట్లు తెలుస్తోంది.








## రాష్ట్ర ప్రజలకు సిఎం రేవంత్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట ఆవిర్భావ దశాబ్ది వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తయి పదకొండవ సంవత్సరంలో అడుగుపెడుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది జూన్ 2వ తేదీకి అత్యంత ప్రాధాన్యముందని, ఈ రోజుతో తెలంగాణ స్వరాష్ట్రానికి సంపూర్ణ విముక్తి లభించిందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తపరిచారు. విభజన చట్టం ప్రకారం ఇంతకాలం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇకపై తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంటుందని గుర్తు చేశారు. ఇకపై విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో సింహభాగం మన రాష్ట్ర ప్రజలకే దక్కుతాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర పునర్నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిన బూనారు. ఇంతకాలం కోల్పోయిన ప్రజాస్వామిక వాతావరణాన్ని పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని, ప్రజా పాలనను అందిస్తామని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. అన్ని రంగాల్లోనూ తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా భవిష్యత్తు ప్రణాళికలు, సరికొత్త విధానాల రూపకల్పన మొదలైందని తెలిపారు.

# చంద్రబాబు మౌనానికి కారణమేంటి?



- గత ఎన్నికల తర్వాత ఎదురైన అనుభవాలే కారణమా
- పోలింగ్ సరళిని విశ్లేషించని చంద్రబాబు నాయుడు

అమరావతి... ఈ సార్వత్రిక ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. టిడిపి గెలుపు ధీమాతో ఉంది. కూటమికి సారథ్యం వహిస్తున్న టిడిపి చీఫ్ ఎన్. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడం ఖాయం అని చెప్పడం మినహా, పోలింగ్ ముగిసిన తర్వాత ఎక్కడా ఆయన మాట్లాడక పోవడం వెనక పెద్ద కారణమే ఉందని తెలిసింది. 2019 ఎన్నికల్లో పోలింగ్ ముగిసిన తర్వాత 110 సీట్లు వస్తాయని చేసిన ప్రకటన, ఆ తర్వాత సొంత పార్టీ నేతల నుంచి మాటల దాడిని ఎదుర్కొన్నారు. బెట్టింగ్ పెట్టి నష్టపోయామని కూడా నిప్పులు చేరినట్లు టిడిపి నాయకులు ఆనాటి పరిస్థితిని గుర్తు చేస్తున్నారు.

**ఇంతకీ అప్పుడు ఏమైంది?**

టిడిపి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్. చంద్రబాబు నాయుడు సాధారణంగా ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రెస్ మీట్ పెట్టి ఫలితాలు ఎలా ఉంటాయనేది విశ్లేషిస్తారు. ఆ క్రమంలోనే 2019 ఎన్నికల ముగిసిన తర్వాత రాష్ట్రంలో మళ్లీ 110 సీట్లతో అధికారంలోకి వస్తున్నాం అని చేసిన ప్రకటన టిడిపి శ్రేణుల ఉత్సాహాన్ని ఆకాశానికి ఎత్తేసింది. ఈ ఆనందం పట్టలేక, అన్ని ప్రాంతాల నుంచి నాయకులు భారీగా బెట్టింగులు పెట్టారు. బాబన్న చెబితే ఇక తిరుగు ఉండదు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం అనే నమ్మకం ఏర్పడుతుంది అని తిరుపతికి చెందిన ఓ సీనియర్ నాయకుడు ఫెడరల్ ప్రతినిధికి ఆనాటి పరిస్థితిని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రకటన నేపథ్యంలో వివిధ ప్రాంతాల్లోని పార్టీ నాయకులు దాదాపు రూ.200 కోట్ల వరకు బెట్టింగులు పెట్టారు. ప్రతికూల ఫలితాల నేపథ్యంలో దారుణంగా నష్టపోయాం అని కడప జిల్లాకు చెందిన ఓ సీనియర్ నేత గుర్తు చేశారు. పార్టీ అధినేతలు ఎవరు కూడా బెట్టింగ్లను సమర్థించరు. నాయకుల్లో ఉన్న ఉత్సాహం, నమ్మకం బెట్టింగ్లకు ప్రేరేపిస్తుంది. గత ఎన్నికల్లో కూడా అదే జరిగిందని చాలామంది నాయకులు ఇప్పటికి గుర్తు చేస్తున్నారు. గత ఎన్నికల్లో టిడిపి నాయకులు అనేక మంది ప్రభుత్వంలోకి వస్తామనే ధీమాతోనే బెట్టింగులకు పాల్పడ్డారని చెబుతున్నారు.

**అంతా మీ వల్లే సార్..**

గత ఎన్నికల తర్వాత జరిగిన టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో కూడా నాయకులు కొందరు నేరుగా చంద్రబాబుపై విమర్శలు అందించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. క్షేత్రస్థాయిలో మేము చేయాల్సిన పనులు చేశాం. పార్టీ కోసం కష్టపడ్డాం. 110 సీట్లు వస్తాయని మీరు (చంద్రబాబు) చెప్పడం వల్ల, మేము గట్టిగా నమ్మినాం అని చెబుతూనే, మీ ప్రకటనతో వందల కోట్ల రూపాయలు పందాలు కాసి నష్టపోయామంటూ, బహిరంగంగానే సమావేశంలో మాటలు సంధించారని గుర్తు చేస్తున్నారు. పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుంది అని ఒక నేత సర్వే, మరో టీవీ ఛానల్ విశ్లేషణలను కూడా నమ్మడం వల్లనే భారీగా నాయకులు బెట్టింగులు పెట్టారు. తీవ్రంగా నష్టపోయారు అని కడప జిల్లా రైల్వే కోడూరుకు చెందిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు కూడా సూటిగా మాటలు స్పందించారని అప్పట్లో వైరల్ అయ్యాయి.

**అందుకేనా మౌనం...**

2024 ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. పోలింగ్ ముగిసింది. ఆ తర్వాత టిడిపి చీఫ్ ఎన్. చంద్రబాబు నాయుడు పోలింగ్ సరళి, ఇతత్రతా విషయాలపై గతంలో మాదిరి ఎక్కడ ఆయన తన స్పందనను వ్యక్తం చేయలేదు. ప్రభుత్వ వ్యతిరేకత, పీడన, అక్రమ కేసులు, సహజ వనరుల దోపిడీ వంటి అంశాలన్నీ లాభిస్తాయని టిడిపి శ్రేణులు బలంగా విశ్వసిస్తున్నాయి. సూపర్- 6 అంశాలు కూడా బలంగా ప్రజల్లోకి వెళ్లాయని ఆ పార్టీ భావిస్తోంది. ప్రభుత్వంలోకి రావడం తథ్యం అనే ధీమాతో ఉన్న ఆయన, పార్టీ నేతలతో అంతర్గతంగా సమీక్షించిన తర్వాత, ప్రముఖ ఆలయాల సందర్శన అనంతరం అమెరికాకు వెళ్లిన చంద్రబాబు రెండు రోజుల తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. అప్పుడు కూడా ఆయన పోలింగ్ సరళి, ఎన్ని సీట్లు వస్తాయని అంశంలో గతంలో మాదిరి ప్రకటించలేదు. దీని వెనుక గత ఎన్నికల తర్వాత తన ప్రకటన నేపథ్యంలో ఎదురైన అనుభవాలను గుర్తుకు చేసుకున్నారా? అందువల్లే మాట్లాడటం లేదా అనేది కూడా టిడిపి వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**ఆగని బెట్టింగులు**

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఫలితాల తీరుపై విశ్లేషించుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను అంచనా వేసుకున్న ఔత్సాహికులు చాలామంది బెట్టింగ్లకు పాల్పడ్డారు. కొన్నిచోట్ల అధికార పార్టీ నాయకులే టిడిపి విజయం సాధిస్తుంది అని బెట్టింగ్ పెట్టారు. అందుకు ఉదాహరణ అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి కందికుంట ప్రసాద్ గెలుస్తారని అధికార వైయస్సార్సీపి మండల నాయకుడు రూ.10 లక్షలు, అదే పార్టీకి చెందిన మరో మండల నాయకులతో పందెం కాయడం గమనించదగిన విషయం. ఇదిలా ఉండగా మళ్లీ అధికారంలోకి వైఎస్సార్సీపీ రావడం తథ్యమని ధీమాతో ఆ పార్టీ నాయకులు విశాఖపట్నం వెళ్లడానికి కొందరు ఈపాటికి ఏర్పాటు చేసుకున్నారు. టిడిపి నేత చంద్రబాబు నాయుడు సీఎం కావడం తథ్యం. నమ్ముతున్న వారు విజయవాడ వెళ్లడానికి సమాయత్తం అవుతున్నారు.

## అవినాశ్‌ను కలవరపెడుతున్న షర్మిల!



కడప ... ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు మరో నాలుగు రోజుల్లో విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో ఎవరు గెలుస్తారు.. ఎవరు ఓడుతారు.. అనే దానిపై భారీగా బెట్టింగులు నడుస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని కంచుకోటలు ఈసారి బద్దలు కాబోతున్నాయని ఇంటాబయటా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా కడప వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంది. అలాంటి కోటలో కూడా ఈసారి పాగా వేస్తామని కూటమి చెప్తోంది. మరోవైపు ఇంటిపోరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా కలవరపెడుతోంది. కడప పార్లమెంటు స్థానానికి వైఎస్ అవినాశ్ రెడ్డి మూడోసారి బరిలోకి దిగారు. గత రెండు సార్లు అవినాశ్ కు భారీ మెజారిటీ దక్కింది. ఈసారి కూడా అంతకుమించి మెజార్టీ సాధిస్తామని వైసీపీ నేతలు చెప్తున్నారు. అయితే ఎక్కడో లోపల కాస్త ఆందోళన మాత్రం ఆ పార్టీ నేతల్లో కనిపిస్తోంది. ఎందుకంటే గతంలో షర్మిల అన్న జగన్ కు అండగా ఉన్నారు. ఇంటి సమస్యలు లేవు. కానీ ఇప్పుడు షర్మిల అన్న జగన్ తో విభేదించి బయటకు వచ్చారు. కాంగ్రెస్ తరవున ఆమె నేరుగా బరిలోకి దిగారు. దీంతో షర్మిల ప్రభావం ఎంతమేర ఉంటుందోననే భయం వైసీపీలో కనిపిస్తోంది. షర్మిల ఈసారి నేరుగా జగన్ ను, అవినాశ్ ను టార్గెట చేశారు. వివేకా హత్య కేసును ప్రధానాంశంగా చేసుకుని ఓట్లు అభ్యర్థించారు. మరోవైపు తల్లి విజయమ్మ ప్రచారానికి రాకపోయినా సన్నిహితులందరికీ ఫోన్లు చేసి షర్మిలకు, జగన్ కు ఓట్లేయాలని కోరినట్లు సమాచారం. వైఎస్ సొంత బిడ్డ కావడంతో షర్మిలకు ఓటేసేందుకు పలువురు వైఎస్ అభిమానులు, కార్యకర్తలు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఒకవేళ అదే జరిగి ఉంటే వైఎస్ అవినాశ్ రెడ్డికి ఈసారి మెజార్టీ భారీగా తగ్గడం ఖాయం. ఒకవేళ షర్మిలకు 2 లక్షల ఓట్లు వస్తే అవినాశ్ రెడ్డి ఓడిపోతారని అంచనా వేస్తున్నారు. లక్ష ఓట్లు సాధిస్తే అవినాశ్ రెడ్డి 50-60 వేల ఓట్ల మెజారిటీతో బయటపడొచ్చని అనుకుంటున్నారు.

## కేసీఆర్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

హైదరాబాద్.... తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్రమై పదేండ్లు పూర్తిచేసుకున్న చారిత్రక సందర్భంలో రాష్ట్ర సాధన కోసం సాగిన పోరాటాలు త్యాగాలను స్మరించుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన దశాబ్ది వేడుకలను ముగించుకునే సందర్భంలో అమరులకు ముందుగా నివాళి అర్పిద్దామన్నారు. ప్రజాస్వామిక వాతావరణంలో పార్లమెంటరీ పంథాలో బీఆర్ఎస్ పార్టీ అస్తిత్వ రాజకీయ వేదికగా ప్రజలందరి భాగస్వామ్యంతో తెలంగాణ సాధించుకున్నామని కేసీఆర్ అన్నారు. రాష్ట్ర సాధనకోసం భావజాలవ్యాప్తి సాగించి తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను సకలజనులకు బోధించి., పోరాటంలో సబ్బండ వర్గాలను సమీకరించి అనేక వ్యూహాలను ఎత్తుగడలను అమలుపరిచి కేంద్రాన్ని కదిలించి, తెలంగాణకు సానుకూలంగా దేశంలోని మెజారిటీ రాజకీయ పార్టీలను ఒప్పించి, తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన చారిత్రక సందర్భాలని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు.

# తాడిపత్రిలో కౌంటింగ్ టెన్షన్



- ప్రధాన నేతలంతా ముందస్తు బెయిల్ల పైనే !
- కౌంటింగ్ అనంతరం ఎలాంటి ఘర్షణలు జరగకుండా భారీ భద్రతా ఏర్పాట్లు
- నియోజకవర్గానికి దూరంగానే ఉంటున్న ప్రధాన అభ్యర్థులంతా

తాడిపత్రి : ఆంధ్రప్రదేశ్ లో హైవోల్టేజ్ రాజకీయం జరిగే నియోజకవర్గాల్లో ఒకటి తాడిపత్రి. పోలింగ్ రోజు అభ్యర్థులు ఒకరి ఇళ్లను మరొకరు ఆక్రమించుకుని చేసిన రాజకీయం చూసిన తర్వాత ఇలా కూడా జరుగుతుందా అని అందరూ ఆశ్చర్యపోయారు. కౌంటింగ్త తర్వాత ఎలాంటి పరిస్థితులు ఉంటాయో అంచనా వేయలేకపోతున్నారు. అభ్యర్థులు ఎవరూ తాడిపత్రిలో ఉండే పరిస్థితి లేదు. అందరూ ఔటాఫ్ స్టేషనే. కీలక నేతలంతా ముందస్తు బెయిల్స్ పై ఉన్నారు. ఈ కారణంగా అందరూ కౌంటింగ్ సెంటర్‌లోకి మాత్రమే రానున్నారు.

తాడపత్రి పట్టణంలో పోలింగ్ రోజు జరిగిన అల్లర్లు మరోసారి పునరావృతం కాకుండా పోలీసులు గట్టి పద్ధతిని ఏర్పాటు చేశారు పోలింగ్ రోజు జరిగిన అల్లరిలో భాగంగా ఇప్పటికే ఏడుగురుపైన పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుల్లో తాడపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డికి కూడా ముందస్తు మంజూరు చేశారు. ఇందులో భాగంగా తాడపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డికి కూడా షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు అయింది. తాడపత్రి అల్లర్ల ఘటనలో ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నంలో పోలీసులు భాష్పవాయు గోళాలను ప్రయోగించారు ఈ క్రమంలో భాష్పవాయువు పొగను జేసీ ప్రభాకర్ రెడ్డి పిల్చుకోవడంతో తీవ్ర అస్వస్థకు గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆరోగ్యరీత్యా పోలీసులు తనపైన ఎటువంటి చర్యలు తీసుకోకూడదని చెప్పి కూడా మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి కోర్టును ఆశ్రయించి ఉపశమనం పొందారు. ఇప్పటికేపెద్ద ఎత్తున అల్లర్లలో పాల్గొన్న వారిని అరెస్టు చేశారు. నేర చరిత్ర ఉన్నవారిని బైండోవర్ చేస్తున్నారు. ఫలితం ఎలా ఉన్నా అల్లర్లకు పాల్పడితే మాత్రం ఊరుకునేది లేదని ఇప్పటికే పోలీసులు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ప్రత్యేక భద్రతా బలగాలను మోహరించారు. కౌంటింగ్ రోజు మాత్రమే కాదు మరో పదిహేను రోజుల పాటు తాడిపత్రిలో బలగాలు ఉంటాయి. కౌంటింగ్ అనంతరం ఏ పార్టీ అధికారంలో వచ్చినా కొన్ని కీలకమైన ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం మారితే జేసీ వర్గాలు... వైసీపీ మళ్లీ అధికారం చేపడితే మరో విధంగా స్పందించే అవకాశం ఉంది .

ఫలితం ఎలా వచ్చినా గొడవలు జరుగుతాయని.. ఆస్తుల విధ్వంసం ఉంటుందని ఇంటలిజెన్స్ రిపోర్టులు ఉండటంతో పెద్ద ఎత్తున ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తాడిపత్రి సమస్యాత్మక ప్రాంతం అయినప్పటికీ గతంలో ఇలాంటి పరిస్థితులు లేవని.. గత ఐదేళ్ల కాలంలో ఏర్పడిన పోటా పోటీ రాజకీయాల వల్లనే ఈ సమస్య వచ్చిందని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

## పిన్నెల్లి నుంచి ప్రాణహాని



అమరావతి: మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బాధితుడు, పాల్వాయి గేటు తెదేపా పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తనకు ప్రాణహాని ఉందని కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. పిన్నెల్లికి హైకోర్టు ఇచ్చిన అరెస్టు మినహాయింపు ఆదేశాలు రద్దు చేయాలని అందులో కోరాడు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో తనపై దాడి చేశారని వివరించాడు. కౌంటింగ్ రోజు కూడా హింసకు పాల్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నాడు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనపై శేషగిరిరావు మరో పిటిషన్ దాఖలు చేశాడు. ఆధారాలున్నా ఎమ్మెల్యే పేరు, అనుచరుల పేర్లు లేకుండా కేసు పెట్టారని.. గుర్తు తెలియని వ్యక్తులంటూ ఎమ్మెల్యేకు అనుకూలంగా వ్యవహరించారని పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఈ అంశాలన్నీ హైకోర్టు పరిగణనలోకి తీసుకోకుండా ముందస్తు బెయిల్ ఇచ్చిందని వివరించాడు. తీవ్ర ఘటనలైనా బెయిల్ మంజూరు ఆందోళన కలిగిస్తోందని.. మాచర్ల నియోజకవర్గంలో ప్రతిపక్షాలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదన్నాడు. శేషగిరి రావు దాఖలు చేసిన రెండు పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టనుంది.

# వైసీపీకి చుక్కెదురు... పోస్టల్ బ్యాలెట్ల విషయంలో ఏపీ హైకోర్టు తీర్పు

- పోస్టల్ బ్యాలెట్ పై ఏపీ హైకోర్టులో వైసీపీ పిటిషన్
- ఈసీ నిబంధనలకు విరుద్ధంగా సీఈవో మెమో ఇచ్చారని ఆరోపణ
- తీర్పును నేటికి రిజర్వ్ చేసిన హైకోర్టు
- నేడు ఈసీ వాదనలతో ఏకీభవిస్తూ తీర్పు వెల్లడి



పోస్టల్ బ్యాలెట్ల అంశంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారంపై ఆర్వో సంతకం ఉంటే సరిపోతుందని, స్టాంపు, హోదా లేకపోయినా ఫర్వాలేదన్న ఈసీ వాదనలను సమర్థిస్తూ ఏపీ హైకోర్టు నేడు తీర్పు వెలువరించింది. పోస్టల్ బ్యాలెట్ల అంశంలో వైసీపీ ఏపీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారం-13ఏపై ఆర్వో సంతకంతో పాటు కనీసం చేతిరాతతో అయినా హోదా వివరాలు రాసి ఉండాలని ఈసీ గతంలో పేర్కొందని, కానీ ఏపీ సీఈవో అందుకు భిన్నంగా మెమో జారీ చేశారని వైసీపీ తన పిటిషన్ లో ఆరోపించింది. సంతకం ఉంటే చాలని, సీల్ లేకపోయినా ఫర్వాలేదని మెమోలో పేర్కొనడం ఈసీ నిబంధనలను ఉల్లంఘించడమేనని పేర్కొంది. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు నిన్న వాదనలు విన్న పిమ్మట తీర్పును నేటికి వాయిదా వేసింది. ఇవాళ ఈసీతో ఏకీభవిస్తూ తీర్పు వెలువరించింది. పోస్టల్ బ్యాలెట్ పై స్టాంపు లేకపోయినా అది కౌంటింగ్ కు చెల్లుబాటు అవుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలో వైసీపీ పిటిషన్ ను తోసిపుచ్చింది.

## కౌంటింగ్ రోజు అలజడులు సృష్టిస్తే జైలుకే



అమరావతి... జూన్ 4న ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల్లో ఎవరైనా అలజడి సృష్టిస్తే వారిని వెంటనే అరెస్ట్ చేస్తామని ఏపీ సీఈవో ముకేశ్ కుమార్ మీనా స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ సాగేలా చూడాలన్నారు. మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఓట్ల లెక్కింపునకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని.. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు. ఇప్పటికే కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చామని.. కౌటింగ్ కేంద్రాల్లోకి ఫోన్లు అనుమతించమని తెలిపారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రాష్ట్ర పోలీసులతో పాటు సీఆర్పీఎఫ్ దళాలు సైతం భద్రతను పర్యవేక్షిస్తాయని అన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కూడా జిల్లాల్లో పోలీస్ పికెటింగ్ ఉంటుందని పేర్కొన్నారు. ఫలితాల తర్వాత అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు.

**పోస్టల్ బ్యాలెట్స్‌పై సీఈసీ స్పష్టత**

మరోవైపు, పోస్టల్ బ్యాలెట్స్‌పై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి స్పష్టత ఇచ్చింది. తాజా మార్గదర్శకాలపై వైసీపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్న నేపథ్యంలో వాటిని తోసిపుచ్చుతూ.. కీలక ఆదేశాలిచ్చింది. డిక్లరేషన్‌పై గెజిటెడ్ అధికారి సంతకం మాత్రమే ఉండి, సీల్, హోదా లేకపోయినా ఆ ఓటు చెల్లుతుందని స్పష్టం చేసింది. పోస్టల్ బ్యాలెట్లను వాలిడ్ చేయాలని రిటర్నింగ్ అధికారికి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఏపీ సీఈవోకు లేఖ రాసిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ తాజాగా ఉత్తర్వులు ఇచ్చారు. అంతకు ముందు సీఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏపీ సీఈవో ఆదేశాలు జారీ చేశారు. 'ఫామ్ 13ఏ'పై ఆర్వో సంతకంతో పాటు అన్ని వివరాలు ఉండాలి. అలా ఉండి స్టాంప్ లేకపోయినా ఆ బ్యాలెట్ చెల్లుబాటవుతుంది. ఆర్వో సంతకంతో పాటు బ్యాలెట్ ధ్రువీకరించే రిజిస్టర్‌తో సరిపోల్చుకోవాలి. ఫామ్ 13ఏలో ఓటరు, ఆర్వో సంతకం, బ్యాలెట్ సీరియల్ నెంబర్ లేకుంటే వాటిని తిరస్కరించవచ్చు. అలాగే, పోస్టల్ బ్యాలెట్ పేపర్‌పై నిబంధనల ప్రకారం ఓటు నమోదు చేయకపోయినా, ఆ ఓటు తిరస్కరించవచ్చు.' అని ఎన్నికల సంఘం పేర్కొంది. పోస్టల్ బ్యాలెట్ తిరస్కరించాల్సిన పరిస్థితే వస్తే.. లోపలి కవర్ తెరవకుండా తిరస్కరించాలని అది కూడా ఫారం-13ఏలోని డిక్లరేషన్, ఫారం-13సీ లోని కవర్ బీ లోపల కనిపించని పక్షంలో తిరస్కరించవచ్చంటూ సూచించింది. అటు, డిక్లరేషన్ పై ఓటర్లు సంతకం చేయకపోయినా ఆ బ్యాలెట్ ను తిరస్కరించొచ్చని స్పష్టం చేసింది. దీనిపై వైసీపీ నేతలు అభ్యంతరం తెలపగా.. తాజాగా మరోసారి సీఈసీ స్పష్టత ఇచ్చింది.

# దశాబ్ది వేడుకలకు రాను



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానించిన విషయం తెలిసిందే. అయితే ఈ వేడుకలకు తాను హాజరుకాబోవడం లేదని కేసీఆర్ తేల్చి చెప్పారు. అందుకుగల కారణాలను పేర్కొంటూ సీఎం రేవంత్ రెడ్డికి శనివారం బహిరంగ లేఖ రాశారు. అమరుల చావులకు కారణమైన కాంగ్రెస్ పార్టీ .. ప్రస్తుతం వారి పేరు చెబుతూ రాజకీయాలు చేస్తోందని కేసీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను ప్రజలు మరువరని అన్నారు. రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పాత్రను కాంగ్రెస్ సర్కార్ తక్కువ చేసి చూపుతోందని.. ఇది రాష్ట్ర సాధకుడైన తనకు అవమానమని.. అందుకే వేడుకలకు హాజరుకావట్లేదని వెల్లడించారు. ప్రభుత్వం పక్షాన మీరు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు రమ్మని మీరు నాకు ఆహ్వానం పంపిన నేపథ్యంలో ప్రజల పక్షాన నేను మీకు ఈ బహిరంగ లేఖ రాస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర అవతరణ సుదీర్ఘ ప్రజా పోరాట ఫలితమనీ, అమరుల త్యాగాల పర్యవసానమనీ కాకుండా, కాంగ్రెస్ దయాభిక్షగా ప్రచారం చేస్తున్న మీ భావ దారిద్ర్యాన్ని నేను మొట్టమొదట నిరసిస్తున్నాను. 1969 నుండీ ఐదు దశాబ్దాలు, భిన్నదశలలో, భిన్న మార్గాలలో ఉద్యమ ప్రస్థానం సాగింది. చరిత్ర పొడుగునా తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ రక్తసిక్తం చేసిందనేది మీరు దాచేస్తే దాగని సత్యం. బీఆర్ఎస్ పార్టీ పాత్ర ఏంటో ప్రజలకు తెలుసు. ప్రజా పాలన అని చెబుతూ ఒక్క హామీ నెరవేర్చకుండా పబ్బం గడుపుతున్నారు. ముందు వాటిని నెరవేర్చండి అంటూ కేసీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

# రైతుల పంట రుణాల మాఫీకి

హైదారబాద్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ లో రైతుల పంట రుణాలు మాఫీ చేసేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. రూ.2లక్షల వరకు ఉన్న రుణాలను ఆగస్టు 15న ఒకేసారి మాఫీ చేస్తామని కాంగ్రెస్ప్ర భుత్వం పదేపదే చెప్పింది. దీనికి అనుగుణంగా దేశంలో ఇతర రాష్ట్రాలు అనుసరించిన విధానాలను తెలంగాణ అధికారులు పరిశీలిస్తున్నారు..

**రైతు రుణాలు మాఫీకి మహారాష్ట్ర మోడల్**

మహారాష్ట్ర లో రూ.2 లక్షల వరకు ఉన్న రైతుల పంట రుణాలు సుమారు రూ.20 కోట్లను ఒకేసారి మాఫీ చేశారు. సహకారశాఖను నోడల్ ఏజెన్సీగా పెట్టి రైతుల పంట రుణాలను మహారాష్ట్ర సర్కార్ మాఫీ చేసింది. ఇప్పుడు తెలంగాణలోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలని రేవంత్‌రెడ్డి సర్కార్ యోచిస్తోంది. అందులో భాగంగానే తెలంగాణ వ్యవసాయ, ఆర్థికశాఖ అధికారులు రెండురోజులపాటు మహారాష్ట్ర లో పర్యటించి రుణమాఫీ చేసిన విధానంపై అధ్యయనం చేశారు. రాజస్థాన్ లోనూ ఇదే విధానం అవలంభించారు.

మహారాష్ట్రలో కోటిన్నర మంది రైతులు ఉండగా....వారిలో చాలామంది పంట రుణాలు తీసుకున్నారు. అయితే 2015 నుంచి 2019 మధ్య తీవ్ర కరవు పరిస్థితుల నేపథ్యంలో అప్పటి ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం పంట రుణాల మాఫీకి హామీ ఇచ్చి అమలు చేసింది.రైతులకు పెద్దగా షరతులేమీ పెట్టకుండానే ఎంత భూమి ఉన్నవారికైనా అమలు చేసింది. రైతులు తీసుకున్న పంట రుణాలు అసలు, వడ్డీ మొత్తం కలిపి రూ. 2 లక్షల వరకు మాఫీ చేసింది. దాదావు రూ.20 వేల కోట్ల రుణాలను మహారాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి మాఫీ చేసింది.

తెలంగాణలో రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేయనున్నారు. అయితే తెలంగాణ()లో అసలు రూ.30వేల కోట్లు ఉండగా...వడ్డీతో కలిపితే రూ.35వేల కోట్ల వరకు ఉండొచ్చునని అంచనా. అయితే కటాఫ్ తేదీని బట్టి ఈ సంఖ్య మారొచ్చని అధికారులు తెలిపారు. అయితే కేవలం భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు పెట్టి తీసుకున్న అప్పులకే రుణమాఫీ వర్తింపచేయాలా లేక..బంగారం కుదవపెట్టి తీసుకున్న అప్పులకు సైతం అమలు చేయాలన్న దానిపై తర్జనభర్జనలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే కేసీఆర్ సర్కార్....కోటీశ్వరులకు సైతం రైతుబంధు కింద లక్షలాది రూపాయలు ఇచ్చింది. దీనిపై చిన్న, సన్నకారు రైతుల నుంచి పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కాబట్టి ఇప్పుడు కూడా పెద్ద రైతుల రుణాలే మాఫీ అయితే మరోసారి అలాంటి విమర్శలే వచ్చే అవకాశం ఉందన్న సమాచారం మేరకు అధికారులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. రుణమాఫీ పై లోతుగా అధ్యయనం చేస్తున్నారు.



సోనియాగాంధీ ని తెలంగాణ ఇచ్చిన దేవతగా పదేపదే ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి....ఆమె పుట్టినరోజైన డిసెంబర్ 9ని కటాఫ్ తేదీగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లేదా ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన డిసెంబర్ 7 ని రుణాల మాఫీకి కటాఫ్ తేదీగా పెట్టే అవకాశమూ లేకపోలేదు.అయితే బ్యాంకులకు రుణాలు సొమ్ము జమ చేయడం కాకుండా....రైతుల ఖాతాల్లోనే రెండు లక్షల రూపాయలు జమ చేయనున్నట్లు తెలుస్తోంది.

# 'భజే వాయు వేగం'కు సూపర్ హిట్ టాక్



ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా "భజే వాయు వేగం". ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిం చారు. వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "భజే వాయు వేగం" సినిమా అన్ని చోట్ల నుంచి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం హైదరాబాద్ లోని యూవీ ఆఫీస్‌లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా హీరో కార్తికేయ మాట్లాడుతూ – "భజే వాయు వేగం" సినిమాకు అందరి దగ్గర నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఒక్కరు కూడా నెగిటివ్‌గా చెప్పడం లేదు. సాధారణంగా సిని మాలో ఫలానా ఎలిమెంట్ బాగుందని చెబుతారు. కానీ "భజే వాయు వేగం" సినిమా చూసి నవాళ్లు కంప్లీట్ మూవీ నచ్చిందని అంటున్నారు. ఈ రేంజ్ సినిమా ఇంత ఎమోషనల్ గా తెరకెక్కి ప్రేక్షకుల మెప్పు పొందడం హ్యాపీగా ఉంది. ఆర్ఎక్స్ 100 కంటే ఎక్కువ ఎమోషన్ ఈ సినిమాలో వర్కవుట్ అయ్యింది. మేము కథను నమ్మి ఎలాంటి మూవీ చేయాలనుకున్నామో, అలాంటి మూవీ చేశాం. సక్సెస్ కూడా మేము ఆశించినట్లే దక్కింది. "భజే వాయు వేగం" సినిమా సక్సెస్ ను దృష్టిలో పెట్టుకుని నా నెక్ట్ మూవీస్ ప్లాన్ చేసుకుంటాను. ఈ సినిమాతో ప్రేక్షకులు నాకు ఇచ్చిన ప్రేమ, ఆద రణను, నా సినిమా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నా తదుపరి సినిమాలు చేస్తూ పని చేస్తాను అన్నారు.

# 'సత్యభామ' ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది



'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "సత్యభామ". నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈ నెల 7న "సత్యభామ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమాలోని హైలైట్స్ వివరించారు దర్శకుడు సుమన్ చిక్కాల. నాకు సినిమాలంటే ప్యాషన్. రైటింగ్ వైపు ఆసక్తి ఉండేది. నేను సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూనే చిత్ర పరిశ్రమలో అవకాశాల కోసం ప్రయత్నించాను. కొన్ని హిట్ సినిమాలకు స్టోరీ డిస్కషన్స్ లో పాల్గొన్నాను. శశికిరణ్ నాకు మంచి మిత్రుడు. ఆయన సినిమాలకు స్క్రిప్ట్ సైడ్ వర్క్ చేశాను. నేను "సత్యభామ" పాయింట్ అనుకున్నప్పుడు యూఎస్ లో ఉండే మా మిత్రుల రమేష్, ప్రశాంత్ ఈ లైన్ విని డెవలప్ చేశారు. ఆ తర్వాత శశి, నేను కూడా ఆ స్క్రిప్ట్ ను బెటర్ మెంట్ చేస్తూ వచ్చాం. ఈ సినిమాకు దర్శకత్వం వహించే బాధ్యత నాకు అప్పగించాడు శశి. అలా ఈ సినిమాతో దర్శకుడిగా టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్నా. దర్శకుడిగా మారేందుకు శశి ఎంతో కష్టపడ్డాడు. తన సక్సెస్ నుంచి యంగ్ టాలెంట్ జర్నీ మొదలుపెట్టాలని అవురమ్ ఆర్ట్స్ స్థాపించాడు. కొందరికైనా కొత్త వాళ్లకు అవకాశాలు ఇవ్వగలుగుతాం అనేది ఆయన ఆలోచన. శశి వల్లే నేను దర్శకుడిగా మారాను. సత్యభామ కథలో ఎమోషన్, యాక్షన్ రెండూ ఉన్నాయి. ఈ కథ రాసేప్పుడు ఇది హీరోకా హీరోయిన్ కా అనేది ఆలోచించలేదు. ఒక పర్సన్ కోసం అని రాస్తూ వచ్చాం. కథలో అమ్మాయి విక్టిమ్ గా ఉంటుంది కాబట్టి ఫీమేల్ అయితే బాగుంటుంది అనిపించింది. ఎమోషన్, యాక్షన్ రెండూ కాజల్ చేయగలరు అని నమ్మాం. ఎమోషన్ పండించడంలో తనకు మంచి పేరుంది. యాక్షన్ చేస్తే కొత్తగా ఉంటుంది. రెండింటికీ ప్రేక్షకులకు కనెక్ట్ అవుతారని బిలీవ్ చేశాం. కాజల్ ఈ కథ విన్నాక వెంటనే తాను చేస్తున్నట్లు చెప్పారు. యాక్షన్ పార్ట్స్ కోసం ఆమె ఎంతో కష్టపడ్డారు.




## జూన్ 14న 'యేవమ్'

రొటీన్ భిన్నంగా, కొత్త కంటెంట్‌తో చేసిన సినిమా లకు తెలుగు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ వుం టుంది. డిఫరెంట్ అండ్ న్యూ కంటెంట్‌తో రాబోతున్న మా సిని మాపై అందుకే పూర్తి విశ్వాసంతో వున్నాం అంటున్నారు దర్శకుడు ప్రకాష్ దంతులూరి. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'యేవమ్' చాందిని చైదరి, వశిష్ట సింహా, భరత్‌రాజ్,ఆషు రెడ్డి ముఖ్యతా రలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. ఇప్పటి వరకు ఈ చిత్రానికి సంబంధించి విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదిని ప్రకటించారు మేకర్స్. జూన్ 14న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా థియేటర్‌లో విడు దల చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ మహిళ సాధికా రికతను చాటి చెప్పే నేపథ్యంలో ఈ సినిమా వుంటుంది. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంతో మినింగ్‌ఫుల్‌గా, కొత్తగా వుంటుంది. ఈ చిత్రంలో ప్రతి పాత్రకు ఒక మార్క్ వుంటుంది. కొత్త కంటెంట్‌తో పాటు ఎంతో డిఫరెంట్ నేరేషన్‌తో ఈ సినిమా వుంటుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌క్ష్మ ఎస్‌వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేషు, నీలేష్ మందలపు అందిస్తున్నారు.

# జూన్ 7న "ఏ మాస్టర్ పీస్" టీజర్

'శుక్ర', 'మాటరాని మౌనమిది' వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు సుకు పూర్వజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా "ఏ మాస్టర్ పీస్". అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వాజ్, అషు రెడ్డి లీడ్ రోల్స్ లో నటిస్తున్న ప్రతిష్టాత్మక ఫిల్మ్ ప్రొడక్షన్ స్టూడియో మెర్జ్ ఎక్స్ ఆర్ తో కలిసి సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కంద్రేగుల,మనీష్ గిలాడ "ఏ మాస్టర్ పీస్" సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమా మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ కలిసిన ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పీరియన్స్ ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. "ఏ మాస్టర్ పీస్" సినిమా టీజర్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. జూన్ 7వ తేదీ మధ్యాహ్నం 3.33 నిమిషాలకు టీజర్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అద్భుతమైన విజువల్స్, భారీ మేకింగ్, విజువల్ ఎఫెక్టులతో "ఏ మాస్టర్ పీస్" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సుకు పూర్వజ్. ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ ఏడాదిలోనే "ఏ మాస్టర్ పీస్" సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హై స్టాండర్డ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో యూనిక్ సూపర్ హీరో ఫిల్మ్ గా "ఏ మాస్టర్ పీస్" ఉండబోతోంది.




## శరవేగంగా పూర్తికానున్న
# "హరి హర వీర మల్లు"

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన కెరీర్‌లో తొలిసారిగా హిస్టారికల్ ఎపిక్ వారియర్ మూవీ అయిన "హరి హర వీర మల్లు"లో ఒక యోధుడి పాత్రలో కనిపించను న్నారు. దర్శకుడు జ్యోతి కృష్ణ, 'హరి హర వీర మల్లు' చిత్రం యొక్క మిగిలిన షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులను క్రిష్ జాగర్లమూడి పర్యవేక్షణలో పూర్తి చేయబోతున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం అత్యంత భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి కథగా రూపొందుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం కోసం, నిర్మాతలు ప్రత్యేకంగా చార్మినార్, ఎర్రకోట సహా మచిలీపట్నం ఓడరేవు వంటి భారీ



సెట్‌లను అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఎక్కడా రాజీపడకుండా నిర్మిం చారు. ఈ సినిమా చేస్తున్నట్లు అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాదు యావత్ సినీ ప్రేమికులు సైతం చాలా ఆసక్తికరంగా ఎప్పుడెప్పుడు ఈ సినిమా థియేటర్లలో వస్తుందా అని ఎదురుచూస్తు న్నారు. ఈ క్రమంలో సినిమా యూనిట్ నుంచి ఒక కీలక అప్డేట్ వచ్చింది. భారత దేశంలోనే అత్యంత డిమాండ్ ఉన్న ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మనోజ్ పరమహంస ఈ సినిమాకి సంబంధించిన సినిమాటోగ్రఫీ బాధ్యతలు స్వీకరించారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ను ప్రారంభించే పనిలో పడ్డారు. అందులో భాగంగానే నిర్మాత ఏం రత్నం, దర్శకుడు జ్యోతి కృష్ణతో పాటు ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, విఎఫ్ఎక్స్ సూపర్వైజర్ శ్రీనివాస్ మోహన్‌లతో మనోజ్ పరమహంస చర్చిస్తున్న ఒక ఫోటోని చిత్ర యూనిట్ అధికారికంగా విడుదల చేసింది. అంతేకాదు సినిమాకి సంబంధించిన షూటింగ్ త్వరిత గతిన పూర్తిచేసేందుకు కొత్త లొకేషన్ల కోసం రెక్కీ కూడా పూర్తి చేస్తోంది. సమాంత రంగా మరొకపక్క ఇప్పటివరకు షూట్ చేసిన సినిమాకి సంబం ధించి వీఎఫ్ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా శరవేగంగా పూర్తి చేస్తున్నారు.



## 'స్వయంభూ'
### కోసం కెకె సెంథిల్ కుమార్

హీరో నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'స్వయంభూ'లో దేశం గర్వించేలా చేసిన టెక్నీషియన్ వర్క్ చేస్తున్నారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి అనేక ఎపిక్ మూవీస్‌కి పని చేసిన మాస్టర్ సినిమాటోగ్రాఫర్ కెకె సెంథిల్ కుమార్ 'స్వయంభూ'లో తన మ్యాజిక్ చూపించనున్నారు. మేకర్స్ విడుదల చేసిన వీడియోలో చూపిన విధంగా ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో ఈ టాప్ టెక్నీషియన్ ఇప్పటికే టీంలో చేరారు. మ్యాసీవ్ సెట్స్ తో గ్రాండ్ గా ఈ చిత్రం రూపొందుతోందని మేకింగ్ వీడియో చూస్తే అర్థమౌతోంది. నిఖిల్‌కి ఇప్పటి వరకు మోస్ట్ ఎక్స్ పెన్సీవ్ సినిమా ఇదే. కెకె సెంథిల్ కెమెరా డీవోపీగా చేయడంతో సినిమాలోని విజువల్స్ టాప్ నాచ్‌గా ఉండబోతున్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన మ్యాసీవ్ సెట్‌లో జరుగుతోంది. నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా నిఖిల్ స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పోస్టర్ నిఖిల్‌ను సవ్యసాచిలా రెండు కత్తులతో, యుద్ధంలో శత్రువులతో పోరాడుతున్న లెజండరీ వారియర్‌గా ప్రజెంట్ చేస్తోంది. మెరూన్ కలర్ కాస్ట్యూమ్ ధరించి, పొడవాటి జుట్టు, మెలితి ప్పిన మీసాలు, గడ్డం, మజల్డ్ ఫిజిక్, బైసప్స్ తో బీస్ట్ మోడ్‌లో కనిపించారు నిఖిల్.

# 'యావరేజ్ స్టూడెంట్ నాని'



ప్రస్తుతం దర్శకులు హీరోలుగా, హీరోలు దర్శకులుగా మారి సినిమాలు చేస్తూ సక్సెస్‌లు కొడుతున్నారు. మెరిసే మెరిసే చిత్రంతో పవన్ కుమార్ కొత్తూరి దర్శకుడిగా విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు ఈ దర్శకుడు హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. 'యావరేజ్ స్టూడెంట్ నాని' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగానూ పవన్ కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. యూత్‌ఫుల్ లవ్, యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇదివరకే రిలీజై అందరినీ ఆకట్టుకుంది. ఇదొక యూత్ ఫుల్, ఫీల్ గుడ్ లవ్ స్టోరీ అని అందరికీ అర్థం అవుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇక ఈ మోషన్ పోస్టర్ చూస్తే ఎంతో ఆహ్లాదకరంగా అనిపిస్తోంది. శక్తి శ్రీ గోపాలన్ పాడిన పాట బ్యాక్ గ్రౌండ్‌లో వినిపిస్తుంటే.. హీరోహీరోయిన్ల జోడి ఎంతో చూడముచ్చటగా కనిపిస్తోంది. ఈ సినిమాలో సాహిబా భాసిన్, స్నేహ మాల్వియ, వివియా సంత్‌లు హీరోయిన్లుగా నటించారు.

## పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్
# గం..గం..గణేశా




ఆనంద్ దేవర కొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ "గం..గం.. గణేశా". ఆనంద్ సర సన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయి న్స్‌గా కనిపించారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించారు. ఉద య్‌శెట్టి ఈ చిత్రంతో దర్శకు డిగా పరిచయం అయ్యారు. థియేటర్స్‌లోకి వచ్చిన "గం.. గం..గణేశా" సినిమా అన్ని ఏరియాల నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ నేప థ్యంలో మూవీ టీమ్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ – "గం..గం.. గణేశా" సినిమాకు మీరు ఇస్తున్న రెస్పాన్స్, సపోర్ట్‌కు థ్యాంక్స్. ఇటీవల కాలంలో మనకు మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ రాలేదు. "గం..గం..గణేశా" పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. మా మూవీకి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి కూడా రెస్పాన్స్ బాగుంది. ఫస్ట్ మూవీతోనే మా డైరెక్టర్ హిట్ ఇచ్చారు. మా ప్రొడ్యూసర్స్ వంశీ, కేదార్, అను రాగ్ ప్రాజెక్ట్ బాగా వచ్చేందుకు పూర్తి సపోర్ట్ అం దించారు. రిలీజ్ కాబట్టి ఆయన ఎంత టెన్షన్ పడుతున్నాడో తెలుసు. ముందు ముందు ఇంకా మంచి ప్రాజెక్ట్స్ చేయాలని కోరుకుంటున్నా. "గం..గం.. గణేశా"లో వెన్నెల కిషోర్, సత్యం రాజేష్, ఇమ్మాన్యుయేల్, యావర్..ఇలా ప్రతి ఒక్కరి క్యారెక్టర్స్ బాగా వచ్చాయి. ఒక మిస్టికల్ ఎలిమెంట్ కూడా గణేశుడి గురించి ఉంది. అన్నయ్య విజయ్ ఈ సిని మాను రిలీజ్ కు ముందే చూసి బాగుం దని చెప్పారు. ఈ వీకెండ్ మా సినిమాకు ఫ్యామిలీస్ తో కలిసి వెళ్లండి. ఎంజాయ్ చేస్తారు.

# 'మనమే' డబుల్ హిట్ అవుతుందనే నమ్మకం వుంది



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ లాంచ్ చేసిన శర్వానంద్, శ్రీరామ్ ఆదిత్య, టిజి విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, రామ్సే స్టూడియోస్ 'మనమే' హైలీ ఎంటర్ టైనింగ్ ట్రైలర్ డైనమిక్ హీరో శర్వానంద్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మనమే' జూన్ 7వ థియేటర్స్ లోకి వస్తోంది. ఇప్పటికే ఎట్రాక్టివ్ ప్రమోషనల్ కంటెంట్ తో మూవీ హ్యాజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. మేకర్స్ ప్రమోషన్స్ యాక్టివిటీస్‌ని దూకుడుగా చేస్తున్నారు. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ లాంచ్ చేశారు. శర్వానంద్ తన గర్ల్ ఫ్రెండ్‌గా నటిస్తున్న కృతి శెట్టి, కిడ్ విక్రమ్ ఆదిత్య ఎయిర్ ప్లేన్ లో వుండగా ఎయిర్ హోస్టెస్‌తో శర్వానంద్ ఫ్లర్ట్ చేయడాని ట్రై చేస్తున్న సీక్వెన్స్ తో హీరో క్యారెక్టర్ ని ప్రజెంట్ చేస్తూ ట్రైలర్ బిగెన్ అయ్యింది. కృతి శెట్టి లైఫ్ లో చాలా స్ట్రిక్ట్. శర్వా లైఫ్ లో జీరో టెన్షన్‌లు, రెస్పాన్స్ బిలిటీస్ లేని కూల్ పర్సన్. ఆమె కోసం తనను తాను మార్చుకోవడం స్టార్ట్ చేసినప్పుడు అసలు ప్రాబ్లమ్స్ ఎదురౌతాయి. ట్రైలర్ లో ఎంటర్ టైన్మెంట్, ఎమోషన్స్ పర్ఫెక్ట్‌గా వున్నాయి. దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య చాలా మెచ్యూర్ కథను ఎంచుకుని చాలా కేర్ తో హ్యాండిల్ చేసాడు అనేది ట్రైలర్‌లో క్లియర్‌గా కనిపిస్తోంది. మూడు పాత్రల చుట్టూ తిరిగే ఈ కథలో అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే అంశాలు ఉన్నాయి. స్టైలిష్ టేకింగ్, డైలాగ్స్ నెరేటివ్ ని ఆకట్టుకునేలా చేశాయి. శర్వానంద్ తన ఛార్మ్ , స్క్రీన్ ప్రెజెన్స్, చరిష్మాతో మెస్మరైజ్ చేశాడు. యాక్షన్ సీన్స్ స్టైలిష్‌గా ఉన్నాయి. క్యూట్ మూమెంట్ విశేషంగా అలరించాయి. అతని కామిక్ టైమింగ్ అద్భుతంగా వుంది. కృతి శెట్టికి చాలా స్ట్రిక్ట్, కేరింగ్‌గా వుండే క్యారెక్టర్ లో ఆకట్టుకున్నారు. విక్రమ్ ఆదిత్య క్యూట్‌గా ఉన్నాడు. ట్రైలర్ సచిన్ ఖేడేకర్, వెన్నెల కిషోర్, సీరత్ కపూర్, రాహుల్ రామకృష్ణ, అయేషా ఖాన్ మొదలైన ఇతర ప్రముఖ నటీనటులను కూడా పరిచయం చేసింది.

# హనీమూన్ ఎక్స్‌ప్రెస్ టైటిల్ సాంగ్ రిలీజ్



ఎన్ ఆర్ ఐ ఎంటర్‌టైన్మెంట్స్ యు ఎస్ ఎ సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్‌టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకం పై చైతన్య రావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్‌గా నటించిన చిత్రం "హనీమూన్ ఎక్స్‌ప్రెస్". తనికెళ్ల భరణి మరియు సుహాసిని ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయిత దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించగా కె కె ఆర్ మరియు బాల రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీ ని నిర్మించారు. ఇప్పటికే హనీమూన్ ఎక్స్‌ప్రెస్ చిత్రం నుంచి మూడు పాటలు విడుదల అయి సంగీత ప్రేక్షకుల హృదయాలను దోచాయి. అయితే ఇప్పుడు ఈ చిత్రం లోని టైటిల్ ట్రాక్ ను దర్శకేంద్రుడు కె రాఘవేంద్ర రావు గారు విడుదల చేసి తన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "దర్శకుడు బాల నాకు బాగా కావాల్సిన మనిషి, అమెరికా లో చాలా మందికి సినిమా గురించి శిక్షణ ఇచ్చి తర్వాత అన్నపూర్ణ స్టూడియోస్‌లో డీన్‌గా పనిచేసాడు, ఇప్పుడు సొంత డైరెక్షన్ లో హనీమూన్ ఎక్స్‌ప్రెస్ అనే మంచి టైటిల్ తో చిత్రాన్ని నిర్మించారు. యువతరం పాప్ సింగర్ స్ఫూర్తి జితేందర్ ఈ టైటిల్ పాటను స్వరపరచి ఆలపించింది. పాట చాలా మెలోడియస్‌గా ఉంది. మా దర్శ కుడు బాలకి, నటించిన నటీనటులకు అందరికి శుభాకాంక్షలు, ఈ చిత్రం మంచి విజయం సాధించాలి" అని కోరుకున్నారు.

## సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకోబోతున్న
# విల్లా 369



విజయ్,శీతల్ భట్ జంటగా, విగన్ క్రియేషన్ సమర్పణలో, విద్య గణేష్ నిర్మించిన చిత్రం 'విల్లా 369', సురేశ్ ప్రభు దర్శకత్వం లో రూపొందిన ఈ చిత్రానికి లైన్ ప్రొడ్యూసర్ శీలం ప్రణయ్ కే రెడ్డి. అండ్ ఎక్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ చిత్రం శ్రీను, ఏం లక్ష్మన్ బాబు. దర్శకుడి మాటల్లో 'విల్లా 369'.షూటింగ్ విజయవంతం గా పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తి చేసుకుంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ని డైరెక్టర్ తేజ విడుదల చేయగా ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి షూటింగ్ పూర్తి చేసుకుని సెన్సార్ కి వెళ్తున్నట్టుగా తెలుస్తోంది. ఆ విల్లా లో ఏం జరిగింది అనే థ్రిల్లింగ్ కాన్సెప్ట్ తో ఈ సినిమా మన ముందుకు రాబోతోంది. అతి త్వరలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ మరియు రిలీజ్ డేట్ అప్డేట్స్ తో టీం మన ముందుకు రానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044